
విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 197 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 13 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 197 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 13 TUESDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00

# ఢిల్లీ పదవికై నలుగురు నేతల పోటీ – చంద్రబాబు ఛాయిస్..!



అమరావతి: కీలక పదవుల భర్తీ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే భాగస్వామ్య పక్షాలతో చర్చించారు. కొన్ని ముఖ్యమైన పదవుల భర్తీ పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.కేంద్రం లో టీడీపీ భాగస్వామిగా ఉంది. దీంతో..ఢిల్లీలో ఏపీ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా ఎవరికి అవకాశం ఇస్తారనేది కీలకంగా మారుతోంది. నలుగురు ముఖ్యులు పోటీ పడుతున్నారు. మారుతున్న రాజకీయ సమీకరణాల్లో చంద్రబాబు నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది.

**ఢిల్లీ పదవి కోసం :** ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవిని నలుగురు ముఖ్య నేతలు ఆశిస్తున్నారు. ఈ నలుగురికి చంద్రబాబుతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం ఉన్నపరిస్థితుల్లో తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. గతంలో కేంద్ర మంత్రిగా పని చేసి ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్న సుజనా చౌదరి ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి పదవిని కోరినట్లు సమాచారం. ఏపీ సమస్యల పైన అవగాహన.. బీజేపీ ముఖ్యులతో సత్సంబంధాలు సుజనాకు కలిసి వస్తాయని భావిస్తున్నారు.

**నలుగురు నేతల ప్రయత్నం :** రెండు సార్లు గుంటూరు ఎంపిగా పని చేసి, జగన్ ప్రభుత్వం వేధింపులతో వ్యాపారపరంగా నష్టపోయి, ఎన్నికల్లో ఎంపి సీటును త్యాగం చేసిన తనకు ఢిల్లీ ప్రతినిధి పదవి ఇవ్వాలని గల్లా జయదేవ్ అంటున్నారు. ఎంపిగా చేసిన తనకు ఢిల్లీలో బిజెపి నేతలతో సత్సంబంధాలున్నాయని, ఒక విధంగా బిజెపి-టిడిపి పొత్తుకు ఢిల్లీలో కృషి చేశానని, జగన్ ప్రభుత్వ కక్ష సాధింపులను ఎదుర్కొన్నానని, ఎంపి సీటును వదులుకొని ఎంఎల్ఏ అయ్యానని, అందుకే తనకు ఢిల్లీ ప్రతినిధిగా అవకాశం ఇవ్వాలని రఘురామ కోరినట్లు తెలుస్తోంది.


**చంద్రబాబు ఎవరి వైపు :** గతంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పని చేసిన అనుభవం ఉన్న కంభంపాటి తనకు ఈ పదవి దక్కుతుందని ధీమాగా ఉన్నారు. బిజెపితో, కాంగ్రెస్, ఇతర అన్ని రాజకీయ పార్టీల నేతలతో సంబంధాలుండటం కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు. చంద్రబాబు మాత్రం ఈ పదవిపై ఆచి తూచి నిర్ణయం తీసుకోనున్నారు. కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించాల్సిన వేళ ఏపీ అధికార ప్రతినిధి పాత్ర కీలకంగా మారనుంది. దీంతో, చంద్రబాబు చివరగా ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## విక్రమ్‌సారాభాయ్ జీవితం స్ఫూర్తి దాయకం



అమరావతి: భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సారాభాయ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. శాస్త్రవేత్తల ఆలోచనలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. అంతరిక్షంలో గణనీయమైన విజయాలకు విక్రమ్ సారాభాయ్ కృషే కారణమని, ఆయన స్ఫూర్తితో మరిన్ని పరిశోధనలు ఆవిష్కృతం కావాలని పవన్ ఆకాంక్షించారు.

## వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు.. బరువు కొలిచే నియమాల్లో మార్పులు!



న్యూఢిల్లీ : పారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పై అనర్హత వేటు వేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఫైనల్‌కు చేరిన తర్వాత 100 గ్రాముల అదనపు బరువు ఉందని ఆమెపై అనర్హత వేటు వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని ఇతర దేశాల రెజ్లర్లు సైతం వ్యతిరేకించారు. ఈ క్రమంలో ప్రపంచ రెజ్లింగ్ గవర్నింగ్ బాడీ, యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక నుంచి రెజ్లర్ల బరువు కొలిచే నియమ నిబంధనల్లో మార్పులు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ మార్పులు పూర్తిస్థాయిలో కాకుండా అథ్లెట్ల భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని స్వల్ప మార్పులు చేస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మార్పులను త్వరలోనే అమల్లోకి తీసుకువచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. 50 కేజీల విభాగంలో పోటీపడి 100 గ్రాముల అదనపు బరువుతో అనర్హతకు గురైన వినేశ్ ఫొగాట్ న్యాయపోరాటం చేస్తోంది. అనర్హతను సవాలు చేస్తూ కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ ను ఆశ్రయించింది. ఆమె అప్పీల్‌ను విచారణకు స్వీకరించిన కాస్ మంగళవారం (ఆగస్టు 13న) సాయంత్రం ఆరు గంటల్లోగా తుది తీర్పును వెల్లడించనుంది.

## త్వరలో అమరావతి ఐపీఎల్ టీమ్ - స్టేడియాలపై ఫోకస్-క్రీడా మంత్రి వెల్లడి..




అమరావతి: ఏపీని వచ్చే ఐదేళ్లలో స్పోర్ట్స్ హబ్ గా తయారు చేస్తామని క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.క్రీడాకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఇవాళ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ శాప్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందని, చివర్లో ఆడుదాం ఆంధ్రా అంటూ అబాసుపాలు కార్యక్రమం నిర్వహించి, **(మిగతా 3వ పేజీలో)**

## అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్





అమరావతి: పంద్రాగస్టు రోజున అన్న క్యాంటీన్ల ప్రారంభానికి సర్వం సిద్ధం చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. తొలి విడతలో 100 క్యాంటీన్లను అందుబాటులోకి తెస్తామన్నారు.కృష్ణా జిల్లా ఉయ్యూరులో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఆగస్టు 15న సాయంత్రం 6.30 గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. ఆ మరుసటి రోజు (ఆగస్టు 16న) మిగిలిన 99 క్యాంటీన్లను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారని నారాయణ వెల్లడించారు.

## ఏపీలో త్వరలో విద్యుత్ ఛార్జీల తగ్గింపు ? మంత్రి సంకేతం..



అమరావతి: ఏపీలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇవాళ గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరలో పరిష్కారం చూపడంతో పాటు వినియోగదారులు చెల్లించే ఛార్జీలను తగ్గించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.రాష్ట్రంలో గత ఐదేళ్లలో విద్యుత్ రంగం కూడా తీవ్ర ఇబ్బందులపాలైందని, దాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో కొత్తగా విద్యుత్ ఉత్పత్తి జరగకపోవడం వల్ల ఛార్జీలు భారీగా పెంచాల్సి వచ్చిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల విద్యుత్ ఛార్జీలు తగ్గుతాయన్నారు. ఇందుకోసం కొత్త విద్యుత్ ప్లాంట్లు, సోలార్ విద్యుత్, రైతులకు కుసుమ్ యోజన్ వంటి పథకాలను అమలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవి వెల్లడించారు.రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 6 నుంచి 7 శాతం పెరుగుతోందని, అందుకు తగినట్లుగా విద్యుత్ ఉత్పత్తి చేయగలిగితే ఛార్జీలను అదుపులోకి తీసుకురావచ్చని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తిరుపతిలో మంత్రి వెల్లడించారు. 24 గంటల పాటు నిరంతరాయంగా వినియోగదారులకు విద్యుత్ అందిస్తామని ఆయన తెలిపారు.. అలాగే రైతులకూ నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు. ఇందుకోసం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

## విద్యార్థి తండ్రి చొక్కా విప్పి అవమానిస్తారా?: మంత్రి సంధ్యారాణి ఆగ్రహం



పార్వతీపురం: పాఠశాల కమిటీ ఎన్నికల్లో ఓ విద్యార్థి తండ్రిని చొక్కా విప్పి అవమానించడంపై మంత్రి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మన్యం జిల్లా మక్కువ మండలంలోని మోడల్ స్కూల్‌లో ఇటీవల జరిగిన పాఠశాల కమిటీ ఎన్నికల సమయంలో ఓ విద్యార్థి తండ్రిపై టీచర్లు ప్రవర్తించిన తీరును ఆమె తప్పుబట్టారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మంత్రి ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా తనకు జరిగిన అవమానంపై ఆ విద్యార్థి తండ్రి మంత్రికి వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన మంత్రి సంధ్యారాణి అధికారుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. పసుపు చొక్కా వేసుకున్నారన్న సాకుతో గిరిజనుడిని రెండు గంటల పాటు నగ్నంగా నిలబెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఈ ఘటనకు బాధ్యులపై విద్యాశాఖ తక్షణమే కఠిన చర్యలు చేపట్టేలా చూడాలని డీఈవోను ఆదేశించారు. ఈ ఘటనకు సహకరించిన హోంగార్డు, హెచ్‌ఎంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆదివారం నాటికి కేసు పూర్తికాకపోతే..

### వైద్యురాలిపై హత్యాచార ఘటనలో పోలీసులకు దీదీ డెడ్‌లైన్



కోల్‌కతా: జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. నిందితుడికి కఠినంగా శిక్ష పడాలంటూ వైద్యులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తంచేశారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోలీసులకు అల్టిమేటం ఇచ్చారు. వారం రోజుల్లో కేసును పరిష్కరించలేకపోతే సీబీఐకి అప్పగిస్తామన్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష భాజపా నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్న వేళ పోలీసులు దీదీ ఈ డెడ్‌లైన్ విధించారు.సీఎం మమతా బెనర్జీ సోమవారం మృతురాలి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ''ఈ కేసులో మరింతమంది నిందితులు ఉన్నట్లయితే వారందరినీ ఆదివారం లోగా అరెస్టు చేస్తాం. ఒకవేళ అప్పటి లోగా రాష్ట్ర పోలీసులు కేసును పరిష్కరించలేకపోతే దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తాం. ఈ కేసుపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరగాలని మేం కోరుకుంటున్నాం” అని దీదీ వెల్లడించారు.ఇదే సమయంలో **(మిగతా 3వ పేజీలో)**

## ఏపీలో క్వార్టర్ మద్యం బాటిల్ ధర రూ.80?



అమరావతి: నూతన మద్యం విధానం రూపొందిస్తున్న ఏపీ ప్రభుత్వం.. ధరలు భారీగా తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటోంది. తక్కువ ధర కేటగిరీలో ప్రముఖ బ్రాండ్ల క్వార్టర్ బాటిల్‌ను రూ. 80 నుంచి రూ. 90కే విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ధర తగ్గినా నాణ్యత మాత్రం బాగుండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తక్కువ ధర కేటగిరీలో గత ప్రభుత్వం క్వార్టర్ బాటిల్‌ను రూ. 200కు విక్రయించింది. అప్పట్లో అధిక ధరలకు మద్యం కొనలేక.. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారు. గత ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రంలో గంజాయి వినియోగం పెరిగిందని అధ్యయంలో తేలినట్లు ప్రభుత్వం చెబుతోంది. అక్టోబర్ నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురానున్న ప్రభుత్వం... ఆ మేరకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో పర్యటించిన అధికారులు.. ఆయా చోట్ల అమలు చేస్తున్న మద్యం విధానాలను అధ్యయనం చేశారు. ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. మద్యం కొనగోళ్లపై ఆయా కంపెనీలతో ఎక్సైజ్ శాఖ అధికారులు చర్చించారు. అన్ని రకాల ఎంఎన్‌సీ బ్రాండ్లకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో ప్రముఖ బ్రాండ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఉన్నత ప్రమాణాలతో రధం పూర్తవుతుంది



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 12 : ఉన్నత ప్రమాణాలను పాటించి బాపట్ల క్షేత్ర పాలకుడు శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి దేవుని రధాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేయాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అధికారులను కోరారు. సోమవారం స్థానిక తూర్పు సత్రం లో నిర్మాణం చేస్తున్న శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి నూతన రధాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల క్షేత్ర పాలకుడైన శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి రధాన్ని నూతన హంగులతో నిరామన్ పనులు జరుగుతున్నాయన్నారు. వచ్చే రధోత్సవం సమయానికి రధం నిర్మాణ పనులు పూర్తి అవుతాయని, నూతన రధంలో బాపట్ల పుర వీధుల్లో శ్రీ భావ దేవుడు నగరోత్సవం లో కన్నులవిందుగా పాల్గొంటారని తెలిపారు.

# ఘనంగా నేషనల్ లైబ్రరియన్ డే



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 12 : బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ నేషనల్ లైబ్రరియన్ డే లో లైబ్రరీ సిబ్బంది, అధ్యాపకులు, అధ్యపకేతర మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఇది దేశవ్యాప్తంగా లైబ్రేరియన్ల కృషిని గౌరవించడానికి అంకితమైన రోజు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ సతీష్, లైబ్రేరియన్ యతీష్ కుమార్ మరియు అధ్యాపకులు, అధ్యాపకేతరులు మరియు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్ సతీష్ మాట్లాడుతూ నేషనల్ లైబ్రరియన్ డే అనేది డా. ఎస్. ఆర్. రంగరాజన్ ని స్మరించే సందర్భంగా నిర్వహించబడిందన్నారు. ఈయనను ఫాదర్ అఫ్ లైబ్రరీ అని కూడా అంటారని తెలిపారు. ఆయన కాలంలో లైబ్రరీ రంగానికి చేసిన అద్భుతమైన సేవలను స్మరిస్తూ ఈ రోజును నేషనల్ లైబ్రరీ డే గా భారత దేశం జరుపుకుంటుందని తెలిపారు. ఈ వేడుక లైబ్రరీల మరియు లైబ్రేరియన్ల ముఖ్యమైన పాత్రను చాటిచెప్పింది, ఇది విద్యను మరియు జ్ఞానం పంపిణీని ప్రోత్సహించడంలో ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు లైబ్రరీ సేవలను మెరుగుపరచడానికి తమ అభిప్రాయాలను మరియు ప్రతిపాదనలను పంచుకున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 12 : స్వాతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవంపై జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం పోలీస్ కవాతు మైదానంలో మైదానంలో పర్యటించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. స్వాతంత్ర దినోత్సవంలో వర్షాలు కురిసినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ముఖ్యంగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు, అధికారులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. జాతీయ పండుగ ప్రజలను అలరించేలా ఉండాలని, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసుల కవాతు కనువిందు చేసేలా బృందాలు సిద్ధం కావాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్ధమయ్యేలా స్టాల్స్ లో ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణమే మేలు జరిగేలా చర్యలు చేపట్టాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 12 : బాధితులకు తక్షణమే మేలు జరిగేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కు విన్నవించారు. మొత్తంగా 155 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి పరిశీలన, విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులకు పురమాయించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులు ఈనెల 15 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదవుతున్న అర్జీలలో 60 శాతం రెవిన్యూకి సంబంధించిన సమస్యలే ఉండడంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. 277 రెవెన్యూ గ్రామాలలో 45 రోజులపాటు ఈ సదస్సులు జరుగుతాయన్నారు. రెవిన్యూ సదస్సుల నిర్వహణపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులుగా గతంలో నియమితులైన జిల్లా అధికారులే సదస్సుల నిర్వహణ కొరకు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని చెప్పారు. రెవెన్యూ దస్త్రాలు, రెవిన్యూ గ్రామ మ్యాప్ లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలను అధికారులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, అటవీశాఖ, సర్వే ల్యాండ్స్ రికార్డుల, దేవాదాయ శాఖ అధికారులతో మండల స్థాయి బృందాలను నియమించాలన్నారు. రెవెన్యూ శాఖ నుంచి ఒకరు బాధ్యులుగా వ్యవహరించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు జారీచేసిన పట్టాదారు పాసు పుస్తకాలను తిరిగి తీసుకోవాలన్నారు. వాటి స్థానాల్లో ప్రభుత్వ చిహ్నంతో ముద్రించిన నూతన పుస్తకాలను వారికి పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. బాపట్ల జిల్లాలో సదస్సుల నిర్వహణపై పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమిస్తారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో వాట్సాప్ లో ప్రత్యేక గ్రూప్ అధికారుల కొరకు ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించాకుడదు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 12 : ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ గారు నిర్వహించారు. ఎస్పీ నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను ఎస్పీ కి స్వయంగా విన్నవించుకుని, వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేసినారు. వారి సమస్యలను విని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. భువివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 49 మంది ఫిర్యాదుదారులు ఎస్పీ కి వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామన్నారు. మహిళ సంబంధిత ఫిర్యాదులపై పోలీసు అధికారులు వేగంగా స్పందించాలన్నారు. పోలీస్ స్టేషన్లకు వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. సహృదయ భావనతో ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం

## టీడీపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం (లక్కిరెడ్డిపల్లె) ఆగస్టు 12 : ఆదివారం లక్కిరెడ్డిపల్లె మండలము టౌన్ లో నలంద హైస్కూల్ లో జరిగిన మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిధి వ్యవస్థాపకులు యన్ రామచంద్ర రెడ్డి. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ సేవలు అభినందనీయమని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 115 మండలాల్లో మానవత స్వచ్ఛంధ సంస్థ పలు సేవా కార్యక్రమాలు చేస్తుండడం తో పాటు ప్రతి మండలములో పేద ప్రజలకు అందుబాటులో బాడీఫ్రిజర్ బాక్స్,శాంతి రథాలు అనేక సేవా కార్యక్రమాలు ఉచితం గా చేస్తున్నారన్నారు లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మానవత స్వచ్ఛంధ సంస్థ సభ్యులు వారి విలువైన సమయాన్ని వెచ్చించి కరోనా కష్ట కాలంలో పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు అంత గాకుండా భవిష్యత్తు లో కూడా ఈ సంస్థ మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు,నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కు శుభాకాంక్షలు తెలియజేశారు, అధ్యక్షులు రమణారావు, చైర్మన్ ఏ యస్ బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నూతనకార్యవర్గం గా అధ్యక్షులు డాక్టర్ షఫీనాయక్, ఉపాధ్యక్షులు కె. మలిరెడ్డి, కార్యదర్శి ఏ రామచంద్ర, కోశాధికారిపి రవిశంకర్, జాయింట్ సెక్రటరీ వై. గంగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీసభ్యులు,గోవిందు నాగరాజు, వేల్పుల రవి యమ్ రమణ బి శ్రీనివాస్ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. నిరు పేద ఇంటర్ విద్యార్థిని సౌభాగ్య కు బుక్స్ కోసం రూ4000 మానవతా వ్యవస్థాపకులు ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ డైరెక్టర్లు రాటాల గోపి, సహదేవ రెడ్డి, వై. ప్రసాద్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణారావు, రాయచోటి చైర్మన్ శివగంగిరెడ్డి,చెన్నకృష్ణా ముఖ్య అతిధులు గా మండల ప్రజా ప్రతినిధులు మదన్ మోహన్ , కె. వెంకటరమరాజు, జయరాం , అరీఫ్ మానవతా జిల్లా సభ్యులు చైతన్య, పక్కిరయ్య, యండి రాముడు, ఆంజనేయులు, మానవతా సభ్యులు పాలొగొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమంలో బాపట్ల పాత్ర అద్వితీయం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 12 : క్విట్ ఇండియా ఉద్యమంలో బాపట్ల అద్వితీయమైన పాత్రను పోషించిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. 82 వ క్విట్ ఇండియా దినోత్సవ సందర్భంగా సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల సమరయోధుల శిలాఫలకం వద్ద ఆనాటి నాయకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరెంద్రవర్మమాట్లాడుతూ బాపట్ల వాసులు పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారన్నారు. నాయకులు కోర్టు లో సబ్ జడ్జి కుర్చీలోకూర్చుని 'బాపట్ల స్వతంత్ర పట్టణమ'ని ప్రకటించారు. ఉద్రిక్త మైన జన సమూహాలు రైల్వే స్టేషన్ పై దాడిచేసి, ఇన్సులేటర్లను, టెలిగ్రాఫ్ స్తంభాలను పగులగొట్టారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తహసీల్దార్ కృష్ణకాంత్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, నాయకులు పమిడి భాస్కరరావు, గోలపల శ్రీనివాసరావు, హనుమాన్జి, బి. బాబు రావు, టీ భాస్కరరావు, బాలకోటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అజెండా : ఎంపీడీవో రామకృష్ణ

రాయల్ జర్నలిజం (కాకుమాను) ఆగస్టు 12 : 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ఆర్థిక ప్రణాళికల రూపొందిత లో భాగంగా స్థానిక కాకుమాను మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అజెండాగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో భాగంగా గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు తయారు చేసే విధంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పిఓపిఆర్డి జవహర్లాల్ పలు సూచనలు సలహాలు తెలియజేశారు. మరో రెండు రోజులపాటు జరగనున్న శిక్షణా కార్యక్రమాలు ద్వారా తమ సహాయ సూచనలు అందజేస్తామని తప్పక ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.



# ప్రజల సమస్యలను త్వరతగతిన పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం



రాయల్ జర్నలిజం( రాయచోటి) ఆగస్టు 12:అన్నమయ్య జిల్లా ప్రధాన పోలీసు కార్యాలయంలోప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ. వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.,జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీ. వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.,సమస్యలు విన్నవించుకున్న 45 మంది ఫిర్యాదుదారులు.ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారించి త్వరితగతన పరిష్కరిస్తాం: జిల్లా ఎస్పీ శ్రీ. వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.,జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదిదారులు వారి సమస్యలను విని అర్జీలను పరిశీలించి, చట్ట పరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ గారు సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ. వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు ప్రజలు నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖా ముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులుకు తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)"కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీగారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరిస్తామన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి.

# క్షయ వ్యాధి రహిత సమాజం కొరకే పెద్దల బి.సి.జి.టీకా



రాయల్ జర్నలియం, (గుర్రంకొండ), ఆగష్టు 12:క్షయ వ్యాధి లేని సమాజం కొరకే పెద్దలకు బి.సి.జి టీకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టినదని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మరియు టి.బి.పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు గుర్రంకొండ మండలం లోని తరిగొండ పి.హెచ్.సి. పరిధిలోని తరిగొండ గ్రామం లోని బి.సి.కాలనీ లో ప్రజలకు పెద్దల బి.సి.జి.టీకా ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు మరియు బి.సి.జి.టీకాలు వేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ సోమ, గురువారాల్లో పెద్దలకు టి.బి.జబ్బు రాకుండా బి.సి.జి.టీకాలు ఆరోగ్య కేంద్రాల్లో వేస్తారని తెలిపారు..60సం పై బడిన వారు,షుగర్ వ్యాధి గ్రస్థులు,బీడీ,సిగరెట్ త్రాగువారు,టి.బీ.జబ్బు వచ్చి తగ్గిపోయి బాగైన వారు,టి.బి.రోగి కాంటాక్ట్స్,ఎత్తుకు తగ్గ బరువు 18 కంటే తక్కువ ఉన్న వారు పై తెలిపిన ఆరు వర్గాలవారు బి.సి.జి.టీకా తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు.. అనంతరం బి.సి.జి. టీకాలు వేసుకున్న వారితో ర్యాలీ నిర్వహించారు..అనంతరం మసీదు పెద్దలు ముతవల్లి, పేస్ ఇమామ్ లకు బి.సి.జి.టీకాల గురించి చెప్పడం జరిగింది. శుక్రవారం జమాత్ లో చెప్పి టీకాలు వేయించవలసిందిగా కోరడం జరిగింది.ఈకార్యక్రమంలో ,, ఏ. ఎన్. ఎమ్ సురేఖ, ఆశాకార్యకర్తలు మరియు ముస్లిం మత పెద్దలు అబ్దుల్ జావీద్ ,మహబూబ్ బాషా లు పాల్గొన్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

## నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కోఆర్డినేటర్ రవీంద్ర రెడ్డి



రాయల్ జర్నలిజం, (రాయచోటి), ఆగష్టు 12:రాయచోటి ప్రభుత్వ డైట్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వక్తృత్వ, డిబేట్, షార్ట్ ఫిల్మ్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీసి జిల్లా కోఆర్డినేటర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అని, సమాజంలో దీనిపట్ల అవగాహన కల్పించి, అరుదైన వృక్షజంతు సంపదను కాపాడుకోవాలని అన్నారు. న్యాయనిర్ణేతలుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు విశ్వభూషణ్, సుగుణ వ్యవహరించారు. పోటీలో గెలుపొందిన విజేతలు ఆగస్టు 15న రాయచోటిలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్, జ్ఞాపిక ఎందుకోనున్నారు.విజేతలు వీరే: వక్తృత్వం లో ప్రథమ స్థానంలో దివ్య, బిసి బాలికల గురుకులం కలికిరి, ద్వితీయ స్థానంలో థౌసిఫ్ అహ్మద్, జెడ్పి హైస్కూల్ మసాపేట్, తృతీయ స్థానంలో నాసిర్ హుస్సేన్, జెడ్పి బాయ్స్ హైస్కూల్ గాలివీడు నిలిచారు.డిబేట్ లో ప్రథమ స్థానం జెడ్పి హైస్కూల్ మసాపేట్, బిసి బాలికల గురుకులం కలికిరి, తృతీయ స్థానం టి. చదివేవాండ్ల పల్లి కలికిరి మండలం కైవసం చేసుకొన్నారు. షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణలో జిల్లాలోనే ఉత్తమం కేజీబివి లక్కిరెడ్డి విద్యార్థులు నిలిచారు.ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హర్ ఘర్ తిరంగ



రాయల్ జర్నలిజం సంబేపల్లి ఆగస్టు 12: సంబేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ నందు హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . భారతప్రధాని పిలుపుమేరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి, ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకంతో సెల్ఫీ తీసుకోవాలి. అణువణువునా దేశభక్తిని పెంపొందించుకోవాలనిప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా విద్యార్థులతోపాటు ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లుప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గౌరవ జిల్లా కలెక్టర్, డీఈవోల ఆదేశాల మేరకు'హర్ ఘర్ తిరంగ' ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ వరకు భారతదేశ స్వాతంత్రానికి గుర్తుగా ప్రతి ఒక్కరూ తన ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రధానమంత్రి సూచించారన్నారు. జాతీయ జెండా ఎగురవేయడాన్ని ప్రోత్సహించే ందుకు ' హర్ ఘర్ తిరంగ' కాలర్ ట్యూన్ ను అందరి ఫోన్ లలో వినిపించాలన్నారు. అంతేగాక విద్యార్థులు, ప్రజలు త్రివర్ణ పతాకంతో దిగిన సెల్ఫీలను 'హర్ ఘర్ తిరంగ' వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. అయితే జాతీయ జెండాను ఎగురు వేయడంలో, వినియోగించడంలో జెండా గౌరవానికి భంగం కలగకుండా ఫ్లాగ్ కోడ్ గురించి తెలుసు కొని ప్రతి ఒక్కరు ఆ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రారంభించిన 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం రెండేళ్లకే జాతీయ ఉద్యమంగా మారడం సంతోషంగా ఉందన్నారు. దేశభక్తితోపాటు భారత జాతీయ జెండా గురించి విద్యార్థులకు అవగాహనను పెంపొందించడానికి పాఠశాల స్థాయిలో వ్యాస రచన, వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించడమైందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి.రవీంద్రబాబు



లక్కిరెడ్డిపల్లి : ఆగస్టు 12 రాయల్ జర్నలిజం : లక్కిరెడ్డిపల్లి ఎస్.ఐ.గా జి. రవీంద్ర బాబు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పెద్దతిప్ప సముద్రం లో పనిచేసి ప్రజల మన్ననలు పొంది ఉన్నత అధికారులకు మంచి పేరు తీసుకువచ్చి గుర్తింపు పొందిన ఎస్ఐ రవీంద్ర బాబు సాధారణ బదిలీలలో భాగంగా పెద్ద తిమ్మసముద్రం పోలీస్ స్టేషన్ నుంచి లక్కిరెడ్డిపల్లి స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎర్రచందనం , గుట్కా , స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపుతామన్నారు. మంచి పేరు తీసుకొస్తామని, ఎవరైనా చట్టాలను అతిక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవీంద్రబాబు అన్నారు.

## సంబేపల్లి హైస్కూల్లో ఘనంగా హర్ ఘర్ తిరంగ



రాయల్ జర్నలిజం సంబేపల్లి ఆగస్టు 12: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా విద్యార్థులతోపాటు ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి "హర్ ఘర్ తిరంగ " కార్యక్రమాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గౌరవ జిల్లా కలెక్టర్, డీఈవోల ఆదేశాల మేరకు'హర్ ఘర్ తిరంగ' ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ వరకు భారతదేశ స్వాతంత్రానికి గుర్తుగా ప్రతి ఒక్కరూ తన ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రధానమంత్రి సూచించారన్నారు. జాతీయ జెండా ఎగురవేయడాన్ని ప్రోత్సహించేందుకు ' హర్ ఘర్ తిరంగ' కాలర్ ట్యూన్ ను అందరి ఫోన్ లలో వినిపించాలన్నారు. అంతేగాక విద్యార్థులు, ప్రజలు త్రివర్ణ పతాకంతో దిగిన సెల్ఫీలను 'హర్ ఘర్ తిరంగ' వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. అయితే జాతీయ జెండాను ఎగురు వేయడంలో, వినియోగించడంలో జెండా గౌరవానికి భంగం కలగకుండా ఫ్లాగ్ కోడ్ గురించి తెలుసుకొని ప్రతి ఒక్కరు ఆ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రారంభించిన 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం రెండేళ్లకే జాతీయ ఉద్యమంగా మారడం సంతోషంగా ఉందన్నారు. దేశభక్తితోపాటు భారత జాతీయ జెండా గురించి విద్యార్థులకు అవగాహనను పెంపొందించడానికి పాఠశాల స్థాయిలో వ్యాస రచన, వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించడమైందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# త్వరలో అమరావతి ఐపీఎల్ టీమ్ -స్టేడియాలపై ఫోకస్-క్రీడా మంత్రి వెల్లడి..

(మొదటి పేజీ తరువాయి)

అందులోనూ రూ.120 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారుఅమరావతి పేరుతో వచ్చే ఐదేళ్లలో ఐపీఎల్ క్రికెట్ జట్టును ప్రమోట్ చేస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. గల్లీ నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు క్రీడల ప్రోత్సహకానికి కృషి చేస్తామన్నారు. క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించి వారిలో క్రీడాసక్తి పెంపొందించి ఉత్తమ క్రీడాకారులుగా రాణించేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా అవసరమైన క్రీడా మైదానాలు, స్టేడియంల నిర్మాణానికి పెద్దపీట వేస్తామన్నారు. క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ స్థాయిలో క్రీడల నిర్వహణ, ప్రోత్సాహంపై సీఎంతో చర్చిస్తామన్నారు.రాష్ట్రంలో క్రీడాకారులకు నకిలీ సర్టిఫికెట్ల వల్ల నష్టం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని, సర్టిఫికెట్ల కుంభకోణంపై విచారణ చేసి అసలైన క్రీడాకారులకు పూర్తి న్యాయం చేస్తామన్నారు. క్రీడలకు ప్రధాన్యత ఇవ్వడంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా విద్యార్థులు ఆడుకోవడానికి గంట సమయం కేటాయించేలా టైం టేబుల్ ఏర్పాటు చేయిస్తామన్నారు. అలాగే క్రీడామైదానాలు లేని ప్రైవేటు పాఠశాలలకు నోటీసులు ఇస్తామని, అవసరమైతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అమరావతి, వైజాగ్ లలో అకాడమీల ఏర్పాటుకు చంద్రబాబు భూమి కేటాయిస్తే గత వైసీపీ ప్రభుత్వం దానిని తుంగలో తొక్కి క్రీడలకు అన్యాయం చేసిందన్నారు. కొత్త స్పోర్ట్స్ పాలసిపై సీఎం చంద్రబాబుతో చర్చించి త్వరలోనే విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో అనుమతి లేని క్రీడా అకాడమీల అనుమతులు రద్దు చేస్తామని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నిర్వహణ కార్పొరేషన్ పరిధిలో ఉందని, దీంతో గత ప్రభుత్వం కేవలం రాజకీయ కార్యక్రమాలకు ఎక్కువగా ఉపయోగించిందని, శాప్ పరిధిలోకి వచ్చే విధంగా కార్పొరేషన్ అధికారులతో చర్చిస్తామన్నారు. అలాగే పే అండ్ ప్లే జీవో వల్ల ఇబ్బందులుంటే దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

# ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ పుల్లయ్యకు ఘన సన్మానం



చెన్నూరు ఆగస్టు 12:- మండలం ఎస్బి హెడ్ కానిస్టేబుల్ పుల్లయ్య బదిలీ సందర్భంగా చెన్నూరు పోలీస్ స్టేషన్ లో సోమవారం సాయంత్రం సహద్యోగ పోలీసులు పుల్లయ్యను ఘనంగా సత్కరించారు , ఈ సందర్భంగా ఏఎస్ఐలు ఆంజనేయులు, జాకీర్ హుస్సేన్ లు మాట్లాడుతూ, పుల్లయ్య తన ఉద్యోగ నిర్వహణలో ప్రజల చేత ఎన్నో మన్ననలు పొందారని తెలిపారు, అంతేకాకుండా ఆయన తన సహద్యోగులతో ఎంతో అన్యోన్యంగా, సన్నిహితంగా ఉండడమే కాకుండా ఏ ఇబ్బందులు వచ్చినా వెన్నంటి తోడు నీడగా ఉంటాడని వారు తెలియజేశారు, పుల్లయ్య ఇక్కడి నుండి చింతకొమ్మదిన్నె మండలానికి బదిలీపై వెళ్లడం ఒకింత బాధగా ఉన్నప్పటికీ, ఉద్యోగరీత్యా బదిలీలు తప్పవని ఆయన అక్కడ తన ఉద్యోగ నిర్వహణలో మంచి పేరు సంపాదించుకుని ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం ఆ దేవుడు కలిగించి ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పోలీసు సహద్యోగులు కోరారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాయుడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో స్పందించాలి: జిల్లా కలెక్టర్ ఆదేశం

రాయల్ జర్నలిజం (రాయచోటి )ఆగస్టు 12:ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలిసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు. జిల్లా కలెక్టర్ శ్రీధర్.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంఅధికప్రాధాన్యతనిస్తోందని అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్. శ్రీధర్ చామకూరిఅధికారులనుఆదేశించారు.సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగాహాజిల్లా నలుమూల నుంచి వచ్చిన అర్జీదారుల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, డిపిఓ ధనలక్ష్మి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... అధికారులు ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి బాధితుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితులలో అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ క్లియర్ గా, స్పష్టంగా వారికి అర్థమయ్యేటట్లు ఉండాలన్నారు. పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని సమస్యలు.రాయచోటి పట్టణం, రాయచోటికి చెందిన పి. రమణాచారి తనకు రెండు కళ్ళు కనిపించకపోవడంతో ప్రస్తుతం నాకు 6 వేలువికలాంగుల పెన్షన్ వస్తుందన్నారు. ఈ పెన్షన్ 15 వేల రూపాయలకు పెంచవలసిందిగా జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. రైల్వేకోడూరు మండలం, రైల్వేకోడూరు



పట్టణానికి చెందిన బి .సుభద్ర సర్వేనెంబర్ 2222 లో దాదాపు 10 ఎకరాల తన భూమి నందు నేషనల్ హైవే వారు రోడ్డు వేసేందుకు మార్కింగ్ వేయడం జరిగిందని ఈ భూమికి సంబంధించి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదు నష్టపరిహారం మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. లక్కిరెడ్డిపల్లె మండలం, కస్తూరిరాజుగారి పల్లెకు చెందిన టి.అంజన్న ప్రమాదంలో తనకు కుడికాలు పోయిందని కృత్రిమ కాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రజల వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ సురేష్ కుమార్, ఐసిడిఎస్ పిడి శశికళ, హౌసింగ్ పిడి శివయ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదివారం నాటికి కేసు పూర్తికాకపోతే..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర దర్యాప్తు సంస్థపై విమర్శలు గుప్పించారు. "సీబీఐ విజయాల రేటు చాలా తక్కువగా ఉంది. చోరీకి గురైన రబీంద్రనాథ్ ఠాగూర్ నోబెల్ బహుమతి కేసును వాళ్లు ఇంకా పరిష్కరించలేదు" అని మమత దుయ్యబట్టారు. విద్యార్థులు కోరుకుంటే ఈ కేసును సీబీఐకి అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని గతవారం కూడా సీఎం చెప్పిన సంగతి తెలిసిందే.మరోవైపు, కోల్కతా పోలీసు కమిషనర్ వినీత్ గోయల్ దీనిపై మాట్లాడారు. "ఒకరి కంటే ఎక్కువమంది ఈ నేరానికి పాల్పడటమో లేదా నిందితుడికి సహకరించి ఉంటారని మేం అనుమానిస్తున్నాం. దీనిపై దర్యాప్తు చేపట్టాం. హెల్ప్లైన్ నంబర్ను కూడా ప్రారంభించా. అనుమాని తుల గురించి తెలిసిన వైద్య విద్యార్థులు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చు" అని తెలిపారు.పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు ఆర్జీ కార్ ప్రభుత్వాస్పత్రిలో గురువారం రాత్రి విధుల్లో ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఆమె మర్మాంగాలు, నోరు, కళ్ల నుంచి రక్తస్రావం జరిగినట్లు శవపరీక్షలో తేలింది. శరీరంపై వివిధచోట్ల గాయాలు కనిపించాయి. దీంతో ఆమెపై అత్యాచారానికి పాల్పడిన అనంతరం హత్య చేసినట్లు పోలీసులు నిర్ధరించారు. నిందితుడిని అరెస్టు చేశారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 12: ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాల ఆవరణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య బ్రిటీష్ పరాయి పాలకుల బానిస చెర నుండి మాతృభూమి విముక్తికై విరోచిత స్వాతంత్రోద్యమంలో పిడికిలి బిగించి స్వాతంత్రం మా జన్మ హక్కు అని చాటిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వారు అన్నారు.భారతదేశంలో 88 సంవత్సరాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు.ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యారంగానికి నిధులు కేటాయించకుండా ఉన్నటువంటి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వా



లపై విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపుని చ్చారు.ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ , కాషాయకరణ, చేయడానికి కుట్ర చేస్తున్నదని విద్యార్థులకు స్ఫూర్తి అయిన పూలే ,భగత్ సింగ్ ,అంబేద్కర్, పెరియార్ , నారాయణ గురు, వంటి వారి జీవిత చరిత్రను మరియు డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సవార్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉండేదని ఆ పథకాన్ని వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రద్దు చేయడం జరిగిందని మళ్లీ చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వము జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యార్థులు విద్య ప్రైవేటీకరణ, కాషాయకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు జక్కల వెంకటేష్ ఏఐఎస్ఎఫ్ రాయచోటి నియోజకవర్గం అధ్యక్షులు ప్రశాంత్, ఉపాధ్యక్షులు కార్తీక్, నాయకులు నాగార్జున, మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి




రాయల్ జర్నలిజం( రాయచోటి )ఆగస్టు 12: అన్నమయ్య జిల్లాలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ ఆవరణలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భారత జాతీయ జెండాతో సెల్ఫీ మరియు సంతకాల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలో ప్రతి ఇంటి మీద భారత జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా భారత జాతీయ జెండాతో సెల్ఫీ కార్యక్రమం కోసం ఏర్పాటుచేసిన పోస్టర్ దగ్గర జాతీయ జెండా పట్టుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంతకాల సేకరణకు ఏర్పాటుచేసిన పోస్టర్ పై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుద్యోగుల బలవంతపు రాజీనామాలు ఆపాలని ఎమ్మార్వోకు వినతి



చెన్నూరు,ఆగస్టు .12, రాయల్ రాయల్ జర్నలిజం: రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ నాయకులు చిరుద్యోగులైన అంగన్వాడి, ఆశావర్కల్లు మధ్యాహ్నం భోజన కార్మికులు బలవంతపు రాజీనామాలు ఆపాలని స్థానిక ఎంఆర్ఓ జీవన్ చంద్రశేఖర్ కు సోమవారం ఏఐటియుసి నాయకులు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది రాజకీయ నాయకులు పలు ప్రాంతాలలో చిన్నచిన్న ఉద్యోగులను రాజీనామా చేయాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు. అందులో అంగన్వాడి ,ఆశా వర్కర్లు మధ్యాహ్నం భోజన కార్మికులను ఇష్టం లేకపోయినా రాజీనామాలు చేయాలని వాటిపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు .దీనిపై అధికారులు తగువిధంగా చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్ ,ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు అయ్యావారమ్మ ,నాయకులు అనసూయ ,ఉమామహేశ్వరి ,రాజేశ్వరి ,సులోచన పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో సత్వరం తాగునీటి సమస్య పరిష్కారం




లక్కిరెడ్డిపల్లి: ఆగస్టు 12 రాయల్ రాయల్ జర్నలిజం : లక్కిరెడ్డి పల్లి మండలం లోని అనంతపురం గ్రామం, గంగమ్మ జాతర దగ్గర గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతుండడం తో గ్రామస్తులు ఈ విషయాన్ని రవాణా , యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రత్యేక నిధులు తో ఆ గ్రామానికి ఆదివారం బోరు వేయించడం జరిగింది ,మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు, డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదివారం ఆయన పర్యటనలో భాగంగా తాగునీటి కోసం ఏర్పాటు చేసిన బోరు వద్ద కొబ్బరికాయ కొట్టి బోర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడత నీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలకు మంత్రి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా బోర్లు వేయించి నీటి ఎద్దడిని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు .

# ప్రమాదం లో శ్రీశైలం ప్రాజెక్ట్ పాతికేళ్ల తరవాత కూలిపోక తప్పదా?



అమరావతి : వర్షాకాలం వచ్చిందంటే చాలు శ్రీశైలం ప్రాజెక్ట్ వద్ద దృశ్యాలు పర్యాటకులను కనువిందు చేస్తూ ఉంటాయి. 1984 నుంచి శ్రీశైలం ప్రాజెక్ట్ ను చూడటానికి లక్షలాది మంది పర్యాటకులు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తూ ఉంటారు.శ్రీశైలం మల్లన్నను దర్శించుకునే ప్రతీ ఒక్కరు కూడా ప్రాజెక్ట్ వద్ద వరద పారుతున్న దృశ్యాలను చూసేందుకు వెళ్తూ ఉంటారు. ప్రాజెక్ట్ నిండుకుండలా ఉందనే వార్తలు వస్తే చాలు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం కూడా ఈ ప్రాజెక్ట్ మీద దృష్టి సారించి పర్యాటకులను ఆకట్టుకునే చర్యలు చేపట్టింది.అలాంటి శ్రీశైలం ప్రాజెక్ట్ ఇంకో 25 ఏళ్ళ తర్వాత కనుమరుగు అయిపోతుంది అంటున్నారు నిపుణులు. ప్రాజెక్ట్ జీవిత కాలం తగ్గిపోతుందని, ఆ స్థానంలో మరో ప్రాజెక్ట్ నిర్మించాలని చెప్తున్నారు. భారీ బహుళార్థసాధక ప్రాజెక్టుగా ఉన్న ఈ ప్రాజెక్ట్ నుంచి కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు, నల్గొండ జిల్లాలతో పాటు చెన్నైకి తాగునీరు వెళ్తూ ఉంటుంది. శ్రీశైలం కుడి ప్రధాన కాలువ రాయలసీమకు ప్రధాన తాగునీటి వనరుగా ఉంది. అలాగే భారీ ఎత్తున విద్యుత్ ఉత్పత్తి కూడా జరుగుతోంది ఇక్కడి నుంచి. అలాంటి ప్రాజెక్ట్ జీవిత కాలం ఇంకో 25 ఏళ్ళు మాత్రమే అని అంచనా వేస్తున్నారు.శ్రీశైలం ప్రాజెక్ట్ జలాశయం వద్ద ప్లంజ్ పూల్ గొయ్యి ఏర్పడింది. దీని లోతు దాదాపు 130 అడుగులు. దీని నష్టం అంచనా వేయడానికి దాదాపు 25 ఏళ్ళ నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. దానిని పూడ్చడం కూడా సాధ్యం కాని పరిస్థితి ఏర్పడింది. శాస్త్రీయ పద్ధతిలో మాత్రమే దాన్ని పూడ్చాల్సి ఉంటుంది. లేకపోతే మాత్రం ప్రాజెక్ట్ లైఫ్ టైం ఇంకా తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ లైఫ్ టైం తగ్గిపోవడానికి ప్లంజ్ పూల్ ప్రధాన కారణం అని అంటున్నారు నిపుణులు. దీనిపై జాతీయ స్థాయిలో అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేసి వారి సహకారంతో చర్యలు చేపట్టాల్సి ఉన్నా%ొ% దీనిపై ముందు అడుగు పడలేదు.ఈ పరిణామాలు అన్నీ కూడా ఈ ప్రాజెక్ట్ మనుగడను ప్రశ్నార్థకంగా మార్చేశాయి. మరో 25 %-% 30 ఏళ్ళ వరకు ఇబ్బంది లేదని నిపుణులు అంటున్నా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అలాగే ఈ ప్రాజెక్ట్ స్టోరేజ్ కెపాసిటీ 215 టీఎంసీలు అని చెప్తున్నా కాని అది 180-185ల మించి ఉండదు అనేది నిపుణుల మాట. ఈ పూడిక చాలా వేగంగా పెరిగిపోతుందని%ొ% రాబోయే రోజుల్లో నీటి నిలువ సామర్థ్యం 150 టీఎంసీలకు పడిపోవచ్చని అంచనా వేస్తున్నారు. అందుకే ఈ ప్రాజెక్ట్ స్థానంలో ఎగువన మరో ప్రాజెక్ట్ కట్టుకోవలసిన అవసరం ఉందని సూచిస్తున్నారు. మరి దీనిపై ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# టీటీడీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ. 21కోట్ల భారీ విరాళం, దాత ఎవరంటే!



తిరుమల: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి దాతలు తమకు తోచినంత విరాళం అందిస్తుంటారు. ఈ క్రమంలో టీటీడీ ప్రాణదాన ట్రస్టుకు ఓ వ్యక్తి రూ. 21 కోట్ల భారీ విరాళం అందించారు. పంజాబ్లోని ట్రైడెంట్ గ్రూప్కు చెందిన రాజిందర్ గుప్తా ఆదివారం (ఆగస్టు 11న) టీటీడీకి ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.21 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు దాత రాజిందర్ గుప్తా చెక్కునుటిటిడి అదనపు కార్యనిర్వహణాధికారి సి వెంకయ్య చౌదరికి తిరుమలలోని వారి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

**అన్నదానం ట్రస్టుకు రూ.1 కోటి విరాళం**

బెంగళూరు, హైదరాబాద్కు చెందిన సుమధుర గ్రూప్ సీఎండీ మధుసూధన్ టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు భారీ విరాళం అందించారు. మధుసూధన్ రూ.1 కోటిని ట్రస్టుకు విరాళంగా ఇటీవల అందించారు. విరాళానికి సంబంధించిన డీడీని తిరుమలలోని గోకులం గెస్ట్ హూస్ లో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.

**ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.5 కోట్ల విరాళం**

తిరుమల శ్రీనివాసుడికి ఓ భక్తుడు ఇటీవల భారీ విరాళం అందజేశారు. తెనాలికి చెందిన నేషనల్ స్టిల్స్ సీఎఫ్ఓ సత్య శ్రీనివాస్ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.5 కోట్లను విరాళంగా అందజేశారు. తిరుమల గోకులం గెస్ట్ హౌస్ లోని మీటింగ్ హాల్లో విరాళం చెక్కును దాత సత్య శ్రీనివాస్ టీటీడీ ఈవో శ్యామల రావుకు అందజేశారు.

# అయ్యో పాపం..! నాన్నా అని పలుకుతూ ప్రాణాలు విడిచిన చిన్నారి..



అమరావతి : రోజు స్కూలుకి వెళ్లి వచ్చే తన చిట్టి తల్లి కోసం ఆశగా ఎదురు చూస్తున్నాడు తండ్రి. స్కూల్ బస్సు ఆగింది. బస్సు నుంచి ఆ చిట్టితల్లి నవ్వుతూ కిందకు దిగింది.అదే చిరునవ్వుతో నాన్నా అంటూ రోడ్డు దాటే ప్రయత్నం చేసింది. ఇంతలో దిగిన బస్సే ఆ చిన్నారిని ఢీకొంది. ఆ చిట్టి తల్లి ప్రాణం విలవిల్లాడుతూ అక్కడికక్కడే ఊపిరి వదిలింది. తండ్రి కళ్ళముందే జరిగిన ఈ ఘటన ఆ కుటుంబానికి తీరని శ్లోకాన్ని మిగిల్చింది. దీంతోపాటూ అక్కడి గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది.విశాఖ జిల్లా భీమిలి మండలం మజ్జివలస గ్రామానికి చెందిన బంటుపల్లి సురేష్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మూడేళ్ల ఆద్య పద్మనాభం మండలం రెడ్డిపల్లిలోని పాఠశాలలో ఎల్?కేజీ చదువుతోంది. రోజూ నవ్వుకుంటూ స్కూల్?కి వెళ్లి తిరిగి చిరునవ్వుతో వచ్చి తల్లిదండ్రులను పలకరించేది. రోజు మాదిరిగానే శనివారం ఉదయం స్కూల్?కి చలాకీగా వెళ్ళింది. స్కూలు ముగిసిన తర్వాత సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి స్కులు బస్సులో ఇంటివద్దకు చేరుకుంది. ఆద్య కోసం తండ్రి సురేష్ అవతలి రోడ్డులో వేచి చూస్తున్నాడు. తానే స్వయంగా ఇంటికి తీసుకెళ్లెందుకు బస్ స్టాప్ వద్దకు చేరుకున్నాడు. అప్పుడే బస్సు వచ్చింది బస్సు లోపల నుంచి తండ్రిని చూసి చేయి ఊపింది ఆద్య.బస్సు దిగిన ఆద్య అవతలి రోడ్డులో ఉన్న తండ్రిని చిరునవ్వుతో పలకరించింది. బ్యాగు తగిలించుకొని తండ్రి దగ్గరకు సంతోషంగా పరుగులు తీసింది. బాలిక బస్సు దిగి రోడ్డు దాటిందనుకుని ఆ బస్సును ముందుకు నడిపాడు డ్రైవర్. ఇదే సమయంలో ఆమెను దింపిన స్కూల్ బస్సు.. ఆద్యను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ చిట్టి తల్లి విలవిలాడుతూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. దీంతో ఆ తండ్రి గుండెలు పట్టుకున్నాడు. విషయం తెలిసి తల్లి కన్నీరు మున్నీరుగా విలపించింది. గ్రామమంతా శోక సముద్రంలో మునిగిపోయింది. ఇటువంటి కష్టం దేవుడు ఎవరికి ఇవ్వకూడదని ఆవేదన చెందుతున్నారు స్థానికులు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్?ను అదుపులోకి తీసుకున్నారు.

# హత్యా కేసును చేధించిన పోలిసు యంత్రాంగం



రాయల్ జర్నలిజం ( చీరాల ) ఆగస్టు 12 : చీరాల లో ఈ నెల 6వ తేదిన అత్యంత దారుణంగా జరిగిన యువకుడి హత్యా కేసు ను ఎంతో చాకచక్యంగా చేధించడం జరిగిందని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. సోమవారం చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 6వ తేదిన చీరాల మండలం ఆదినారాయణపురం గ్రామం లో ఈపూరుపాలెం కు చెందిన సయ్యద్ అమీన్ ఆరిఫ్ (18) ను నడి రోడ్డు పై అతి కిరాతకంగా కత్తులతో దాడి చేసి హత్య చేసిన దుండగులను ఎంతో చాకచక్యంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ఆద్వర్యంలో చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్, 6 గురు సిఐ లు, 8 మంది ఎస్.ఐ లు, 70 మంది పోలీస్ సిబ్బందితో 7 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలించడం జరిగిందన్నారు. సైకిల్ మీద తన స్నేహితుడు రహెూ కలిసి కొండూరి సత్య మనోజ్ మోటార్ సైకిల్ మీద ఆదినారాయణపురం మీదగా వెళుతున్నారని, వారి వెనకనే ముద్దాయిలు కారులో వచ్చి ఇద్దరిని అవహేళన చేసి గొడవ పెట్టుకుని దాడికి పాల్పడటంతో పాటు కారులో ఉన్న కత్తి తీసుకొని హతుడిని విచక్షణ రహితంగా పొడిచి హత్య చేశారని తెలిపారు. అనంతరం ముద్దాయిలు అదే కారులో పారిపోయారని తెలిపారు. ఈ హత్యా కు పాల్పడ్డ మల్లె సందీప్ ప్రసన్న కుమార్, గరిక మహేంద్ర, షేక్ జిలాని, షేక్ మహమ్మద్ రియాజ్, పాశం లక్ష్మీనారాయణ, దేవరకొండ శ్రీనివాసరావు, అంగడి సుకుమార్, కర్రేద్దుల వంశీ అనే 8 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. కేసు ఛేదనలో విశిష్ట కృషి చేసిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ని, చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్, చీరాల II టౌన్, చీరాల %×% టౌన్, చీరాల రురల్, ఇంకొల్లు, అద్దంకి రూరల్, బాపట్ల టౌన్ ఇన్స్పెక్టర్ లను, 8 మంది ఏస్.ఐ లను, స్పెషల్ టీమ్ లను, సిబ్బందిని, జిల్లా ఐటి కోర్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులను సత్కరించిన బాస్ నాయకులు



రాయల్ జర్నలిజం (పీలేరు) ఆగష్టు 12 : పీలేరు మండలానికి నూతనంగా విచ్చేసి బాధ్యతలు చేపట్టిన పీలేరు మండల తహసిల్దార్ భీమేశ్వరరావు ని, పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ని సోమవారం భారతీయ అంబేద్కర్ సేన నాయకులు వారి కార్యాలయాల నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు అధికారులను రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వహించి బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని అధికారులను కోరడంతో, తహసిల్దార్ భీమేశ్వరరావు, సీఐ యుగంధర్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరించి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుంట శ్రీనివాసులు, ముల్లంగి కృష్ణయ్య, ఆరుమడకల నాగరాజ, పల్లెపోగు హరినాథ, ఎర్రబల్లి మల్లికార్జున, ముల్లంగి గురవయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యువ దినోత్సవం నిర్వహణ



రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 12: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారము అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని ఉమ్మడి కడప జిల్లా స్టెప్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సర్వీసుల శాఖ శాఖ మేనేజర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ భారతదేశంలో యువత శాతం అధికమని, కావున విద్యా వ్యాపార రంగాల్లో యువత రాణించి దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లే బాధ్యత యువతపై ఉందని అభిప్రాయపడ్డారు. చదువు పూర్తయిన తర్వాత వివిధ రంగాల్లో స్థిరపడడానికి ప్రభుత్వం యువతకు వివిధ మార్గాల ద్వారా సహాయ సహకారాలు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకొని తన కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడి దేశ తలసరి ఆదాయాన్ని పెంచేదానికి దోహదపడాలని వివరించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం అని , యువత నైతికంగా దృఢంగా ఉండి, దేశం కోసం అంకితభావంతో అన్యాయంపై పోరాడి, ప్రశ్నించే ధైర్యం ,లక్ష్యసాధన సామర్థ్యాలను పెంపొందించుకొని ,జాతీయ భద్రత మరియు దేశ ప్రయోజనాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు . భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత స్వామి వివేకానందునికి దక్కుతుందని, స్వామి వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వేగవంతమైన ప్రస్తుత యుగంలో యువత అంతే వేగంగా విజయతీరాలు చేరాలంటే ,వినూత్న ఆవిష్కరణలు, విశ్లేషణాత్మక నైపుణ్యాలు , విమర్శనాత్మక ఆలోచనలు, టీం వర్క్ సంప్రదాయం, సమస్య పరిష్కారంతో కూడిన సామర్థ్యం యువత కలిగి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# దళిత వాడలలో నీటి సమస్యను పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 12 : రాయచోటి మండలంలోని గుంటి మడుగు హరిజనవాడ మరియు సంబేపల్లి మండలంలోని శెట్టిపల్లి దిగువ హరిజనవాడ దళిత వాడలలో నీటి సమస్యను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సోమవారం నాడు కలెక్టరేట్ ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజవర్గ కార్యదర్శి సిద్దిగల శ్రీనివాసులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్, సుధీర్ కుమార్ లు. మాట్లాడుతూ దళిత వాడల్లో దాదాపు నాలుగు నెలల నుండి త్రాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పశువులు తాగడానికి కూడా నీరు లేక అలమటిస్తున్నాయని వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే రాయచోటిలో పలు కాలనీలలో వలసవాదులుగా.దొమ్మర కులస్తులు గత 30 సంవత్సరాల నుండి పూరి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు వారికి నివాస గృహాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు,

# దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు పై విద్యార్థులుకు అవగాహన



రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం), ఆగష్టు 12:మండలం లోని ఏ.పి.ఆర్.జె.సి. మైనార్టీ గురుకుల పాఠశాల లో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ దోమల ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్గున్యా,మెదడువాపు జ్వరాలు పై విద్యార్థులు కు అవగాహన కల్పించారు.ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. ఇటీవలే ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిఫైయబల్ డిసీస్ గా గుర్తింతించినది.తీవ్ర జ్వరం, చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, వికారం, కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరం పై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని, సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు.నివారణా చర్యలు: 1.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం. 2.చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి. 3. పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా ఉంచాలి. 4. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి. 5.నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి. 6. ధోమతెరలు వాడాలి. 7. కిటికీలకు మెష్ కొట్టించాలి. 8.ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి. 9.ప్రతీ రోజు ఇంటిలో సాయంత్రం లైట్స్ వేసినప్పుడు తలుపులు, కిటికీలు మూసివేయాలి. 10. కాలువలలో చెత్తవీయరాదు. గర్భవతులు, బాలింతలు, పది సంవత్సరాలు లోపు పిల్లలు, అరవై సంవత్సరాలు పైబడిన వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువ కనుక ఈ వర్గానికి చెందిన వారు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ధోమలపై దండయాత్ర విజయవంతం అవుతుంది అన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు, దేనివలన క్షయ వ్యాధి వస్తుంది, ఎలా ఒకరి నుండి మరొకరికి వ్యాపించడం జరుగుతుంది, వ్యాధి నిర్ధారణ ఎలా, ఎక్కడ చేస్తారు, వ్యాధి నిర్ధారణ ఐతే చికిత్స ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఇస్తారు, వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే విషయాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ముజీబ్, టి.బి.యూనిట్ పర్యవేక్షకులు నాగిరెడ్డి, మురళి, భూపతి, ఎమ్.ఎల్.హెచ్.పి. పావని, ఏ.ఎన్.ఎమ్. నౌషాద్, పాఠశాల స్టాఫ్ నర్స్ వెంకటలక్ష్మి, ప్రిన్సిపాల్ నవమల్లిక పాల్గొన్నారు..

# పాల రేట్లు పెంచి పాడి రైతులను ఆదుకోవాలి

**వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి**



రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 12: పాల రేట్లు పెంచి పాడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల నుంచి పాల సేకరణకు గత జగన్ ప్రభుత్వం అమూల్ కంపెనీ తో ఒప్పందం చేసుకుందని, అమూల్ పాల సేకరణ ధరలు పెంచడంతో పోటీ పెరిగి ప్రైవేట్ డెయిరీలు సైతం ధరలను పెంచడం వలన పాడి రైతులకు మేలు కలిగిందన్నారు. గతంలో గేదె పాలు లీటరు రూ 70 నుంచి రూ 80 రూపాలయల వరకు , ఆవుపాలు లీటరు రూ 35 నుంచి రూ 40 వరకు ధరలు వుండేవన్నారు. ప్రస్తుతం పాల ధరలు బాగా తగ్గాయన్నారు. ప్రస్తుతం గేదె పాలు లీటరుకు రూ 65 నుంచి 75, ఆవుపాలు లీటరుకు రూ 28 నుండి రూ 35 చెల్లిస్తుండడంతో పాడి రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. పశువుల ధరలతో పాటు దానా, గడ్డి,పశువుల వైద్యం ఖర్చులు పెరగడంతో పాడి రైతులు చాలా ఇబ్బందులు పడుచున్నారన్నారు. వ్యవసాయం తరువాత పాడి పరిశ్రమపై ఈ ప్రాంత రైతులు ఎక్కువగా ఆధారపడి ఉన్నారన్నారు.బ్యాంకులు,డైరీలు, ప్రయివేట్ ఫైనాన్స్ ల ద్వారా అప్పులు చేసి పాడి ఆవులు, గేదెలును కొనుగోలుచేసుకుంటున్నారన్నారు. పశుగ్రాసం అధిక భారమవుతోందన్నారు. రైతులు,మహిళలు తమ పిల్లల చదువుల కోసం, కుటుంభ పోషణ కోసం జీవనాధారంగా కొనసాగిస్తున్న పాడిపరిశ్రమను బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పాడి రైతులుకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,గేదె పాలు లీటరుకు రూ 80, ఆవుపాలు లీటరు కు రూ 40 ఉండేలా ధరలు నిర్ణయించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# కొంపముంచిన అదాని : భారీ నష్టాల్లో షేర్లు

అమరావతి : దేశీయ స్టాక్ మార్కెట్ వ్యవహారాలను పర్యవేక్షించే సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాపై అమెరికాకు చెందిన ప్రముఖ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్.బాంబు పేల్చింది. ఏకంగా సెబి ఛైర్‌పర్సన్ మాధవి బుచ్, ఆమె భర్త ధవల్ బుచ్‌ను లక్ష్యంగా చేసుకుంది.దేశీయ పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ అదానికి చెందిన అదాని గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో మాధవి, ధవల్ బుచ్ దంపతులకు భారీగా వాటాలు ఉన్నాయని తెలిపింది. పరోక్షంగా– అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువల పెరగడానికి కారకులు అయ్యారని, వాటాలను కలిగివుండటం వల్ల వాళ్ల ఆస్తులనూ పెంచుకున్నారని ఆరోపించింది.అదాని గ్రూప్‌కు చెందిన విదేశీ ఫండ్స్‌లల్లో మాధవి దంపతులకు అంతర్గత వాటాలు ఉన్నాయని స్పష్టం చేసింది. ప్రత్యేకించి బెర్ముడా, మారిషస్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టినట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన ఓ నివేదికను తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ.అదానీ గ్రూప్‌లో అనుమానిత ఆఫ్‌షోర్ షేర్ హోల్డర్లపై సెబి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి లబ్ది కలిగించేలా వ్యవహరించిన విషయాల్లో మాధవి బుచ్‌కు చిక్కులు తప్పకపోవచ్చని భావిస్తున్నామంటూ వ్యాఖ్యానించింది హిండెన్ బర్గ్ సంస్థ.ఈ ఆరోపణలను మాధవి బుచ్ దంపతులు తోసిపుచ్చారు. దీన్ని వ్యక్తిత్వ హననంగా అభివర్ణించారు. హిండెన్‌బర్గ్ సంస్థ తన తాజా నివేదికలో చేసినవన్నీ కూడా నిరాధారమైన ఆరోపణలని చెప్పారు. అందులో ఎలాంటి వాస్తవం లేదని వివరించారు. దీనిపై త్వరలోనే వివరణాత్మక ప్రకటన జారీ చేస్తామని వారు చెప్పారు.తాజాగా అదానీ గ్రూప్ దీనిపై స్పందించింది.

# వెంకయ్య సూచనలు చంద్రబాబు అమలు చేస్తారా..!



అమరావతి : మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేసారు. పోలీసు స్టేషన్లపై, రెవెన్యూ కార్యాలయంపై పెత్తనం కాకుండా అభివృద్ధిపై నేతలు దృష్టి ఉండాలని హితవు పలికారు.ఏపీలో తాజా ఎన్నికల ఫలితాల పైన స్పందించారు. అదే సమయంలో ఉచిత పథకాల పైన వెంకయ్య కీలక సూచనలు చేసారు. ప్రజా జీవితంలో సిద్ధాంతాలు, విలువలు, సంప్రదాయాలను గౌరవించాలని పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రజాప్రతినిధులకు ఉద్బోధించారు.

**ప్రతికూల పరిస్థితుల్లో :** వెంకయ్యనాయుడు తాను చిన్నతనం నుంచి ఎన్నో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వాటిని అవకాశాలుగా మలచుకుంటూ ముందడుగు వేశానని చెప్పారు. చిన్నతనంలోనే తన తల్లి చనిపోవడం ఒక్కటే తనకు తీరని వెలితి తప్ప ఇంతవరకు ఎందులోనూ తనకు అసంతృప్తి లేదన్నారు. న్యాయవాది కావాలనే తన తల్లి ఆలోచనకు అనుణంగా లా చదివినాని చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జన్సీ కారణంగా జైలుకు వెళ్లి న్యాయవాద వృత్తిలో ప్రాక్టీస్ చేయలేకపోయానని చెప్పారు.

**మార్పు రావాలి :** ప్రజాప్రతినిధుల ఆలోచనల్లో మార్పులు రావాలని, చట్టసభల్లో మాట్లాడేటప్పుడు మంచి భాష ఉపయోగించాలని సూచించారు. రాజ్యసభ ఛైర్మన్‌ను సైతం ధిక్కరించి కొందరి సభ్యుల ప్రవర్తనపై సునిశితంగా స్పందించారు. సంప్రదాయాలు, ఉత్తమ సంస్కారం అనివార్యమన్నారు. రాష్ట్రంలోనూ ఆ పద్ధతి పాటించకుండా బూతులు మాట్లాడిన వారికి ఇటీవలి ఎన్నికల్లో తగిన గుణపాఠం ఎదురైందన్నారు. పార్టీలు వేరైనా అంతా ప్రత్యర్థులమే తప్ప శత్రువులు కాదనే భావన ఉండాలన్నారు.

**ఫ్రీగా ఇవ్వకపోయినా :** ప్రజలకు వైద్యం, చదువు ఉచితంగా అందిస్తే సరిపోతుందని వెంకయ్యనాయుడు అన్నారు. మిగతావి ఫ్రీగా ఇవ్వకపోయిన పర్వాలేదని చెప్పారు. తద్వారా దేశం, రాష్ట్రాలు బాగుపడుతాయని తాను భావిస్తున్నట్లు వెల్లడించారు. పథకాలు ఉచితంగా ఇచ్చే బదులు ప్రజలకు పనిలో శిక్షణ ఇవ్వాలని వివరించారు. ఫలితంగా వారు ఉపాధి పొందుతారని వెంకయ్యనాయుడు వెల్లడించారు. ఏపీలో ఉచిత పథకాల పైన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు..కూటమి ప్రభుత్వం అమలు పై చర్చ జరుగుతున్న వేళ వెంకయ్య వ్యాఖ్యల ప్రభావం చంద్రబాబు పాలనలో ఏ మేరకు ఉంటుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# కనకదుర్గమ్మ భక్తులకు బంపరాఫర్.. ఫ్రీ వరలక్ష్మి వత్రానికి దరఖాస్తులు..



అమరావతి : బెజవాడ ఇంద్రకీలాద్రీపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లే భక్తులకు బంపరాఫర్. ఆగస్టు 16వ తేదిన వరలక్ష్మి వత్రం సందర్భంగా అమ్మవారు వరలక్ష్మీ దేవిగా అవతరించున్నారు.ఇందులో భాగంగా భక్తులకు ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకోసం భక్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. రెండో శుక్రవారం కావడంతో కనకదుర్గమ్మ అమ్మవారిని వరలక్ష్మీదేవిగా అలంకరిస్తారు. వీటితో పాటు ఈ నెల 17వ తేది నుంచి 20వ తేది వరకు పవిత్రోత్సవాలు కూడా నిర్వహించనున్నారు. ఆగస్టు 23 వ తేదిన సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించాలని ఆలయ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇక, ఫ్రీ వరలక్ష్మి వ్రతం కోసం భక్తులు దరఖాస్తు చేసుకోవాలని ఆలయ అధికారులు కోరారు.ఈ నెల 23వ తేదిన సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించనున్నారు. ఇక, ఆ రోజు ఉదయం ఏడుగంటల నుంచి తొమ్మిది గంటల వరకు ఆర్జిత సేవ టికెట్ రూ.1500తో కొన్న వారికి వ్రతం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం పదిగంటల నుంచి 11.30 వరకు తెల్ల రేషను కార్డు కలిగి ముందుగా ఫ్రీ వరలక్ష్మి వ్రతానికి అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే వరలక్ష్మీ వ్రతాన్నినిర్వహిస్తారు. కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహించే ఈ సామూహిక వరలక్ష్మి వ్రతానికి బ్యాచ్‌కు 500 మందికి మాత్రమే అనుమతి ఉంటుదని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

**పవిత్రోత్సవాలు..:** ఆగస్టు 17వ తేది నుంచి 21 వరకు ఫ్రీ వరలక్ష్మి వ్రతం నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొనే భక్తులకోసం దరఖాస్తులు స్వీకరిస్తామని అధికారులు పేర్కొన్నారు. వరలక్ష్మీ వ్రతం పూర్తయ్యాక ఆ మహిళలకు రూ.300 దర్శనం క్యూలైన్లో అమ్మవారి దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితోపాటు దుర్గమ్మ కొండపై ఆగస్టు17 నుంచి 20 వరకు పవిత్రోత్సవాలు కూడా జరగనున్నాయి.ఇందులో భాగంగా అమ్మవారికి ఈ నెల 17న సాయంత్రం నాలుగు గంటలకు ఉదక శాంతి, 18వ తేదిన ఉదయం మూడు గంటలకు సుప్రభాత సేవ, స్నపనాభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. వీటితోపాటు ఉదయం తొమ్మిది గంటలకు భక్తులను సర్వ దర్శనానికి అనుమతించనున్నారు. ఆగస్టు 19వ తేదిన మండపారాధన, మూలమంత్ర హవనాలు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలు ఉంటాయి. అలాగే ఈ నెల 20వ తేదిన ఉదయం 10.30 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాసనతో పవిత్రోత్సవాలు ముగించనున్నారు.

# ఏపీపై క్యుములోనింబస్ మేఘాలు.. తీవ్ర హెచ్చరిక!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలపై క్యుములోనింబస్ మేఘాలు వస్తున్నాయని దీంతో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని అయితే వర్షాలు కురిసిన చోట మాత్రం భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ పేర్కొంది.ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలలో పిడుగులు పడే అవకాశాలు కూడా ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.

**ఏపీలో అప్పటిదాకా వర్షాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురవనున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ కూడా వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్న క్రమంలో తాజాగా నేడు, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, 14, 15 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ.

**ఏపీలో ఈ జిల్లాలలో వర్షాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, కాకినాడ, ఏలూరు, అన్నమ య్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అంతేకాదు విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, ఎన్టీఆర్, గుం టూరు, బాపట్ల, ప్రకాశం, పల్నాడు, నెల్లూరు, నంద్యాల, అనం తపురం, శ్రీ సత్య సాయి మరియు వైయస్సార్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**శాటిలైట్ అంచనాల ప్రకారం నేడు వర్షాలిలా**

ఇక శాటిలైట్ లైవ్ అంచనాల ప్రకారం ఈరోజు ఉదయం తూర్పు రాయలసీమ జిల్లాలలో కొన్నిచోట్ల జల్లులు పడుతున్నాయి. కోస్తా మరియు ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉదయం 8 గంటల తర్వాత మోస్తరు వర్షం కురుస్తుంది. ఇక ఉదయం 11 తరువాత ఎక్కడా వాన కురవదని, మళ్లీ రాత్రి 8 గంటల తర్వాత తిరుమల, దక్షిణ రాయలసీమలో జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**వర్షాలు పడే ప్రాంతాల్లో జాగ్రత్త**

క్రమంగా ఇవి పెరుగుతూ రాత్రి 10 గంటల తర్వాత దక్షిణ రాయలసీమలో మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తుందని, రాత్రి 12 తర్వాత రాయలసీమ అంతటా వర్షాలు కురుస్తాయని 13వ తేదీ ఉదయం వరకు ఇదే పరిస్థితి ఉంటుందని శాటిలైట్ లైవ్ అంచనాలు వెల్లడించాయి. ఏది ఏమైనా ఏపీలో మరో మూడు రోజులపాటు వర్షాలు కొనసాగునున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాలు కురిసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు..

# టీడీపీలోకి కూకట్ పల్లి ఎమ్మెల్యే.. షాక్‌లో కేసీఆర్ ?



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీకి ఎంతటి క్రేజ్ ఉండేదో ప్రతీ ఒక్కరికీ తెలిసిందే. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలో ఉన్న పలువురు కీలక నేతలు టీడీపీకి చెందిన వారే ఉండటం గమనార్హం.సీఎం రేవంత్ రెడ్డి కూడా తెలుగు దేశం పార్టీ నుంచే కాంగ్రెస్ పార్టీలో చేరి సీఎం అయ్యారు. తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పావులు కదుపుతున్నారు.నిన్న ఎన్టీఆర్ భవన్ లో పలువురు కీలక నేతలతో భేటీ అయ్యారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారి దర్శనాలకు తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఇందుకు సీఎం చంద్రబాబు నాయుడు కూడా సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. మరోవైపు టీడీపీలోకి కూకట్ పల్లి ఎమ్మెల్యే వెళ్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు టీడీపీలోకి వెళ్లితే కేసీఆర్ కి షాక్ అయితే తప్పదు అని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బిజెపి గ్రీన్ సిగ్నల్.. కేంద్రమంత్రి పదవి ఆఫర్ చేశారట!



అమరావతి : వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బిజెపిలో చేరుతున్నారా? ఆ మేరకు సంకేతాలు పంపుతున్నారా? కేసులు చుట్టుముడుతున్న దృష్ట్యా పార్టీ మారడం తప్పదా?పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి. వైసిపి ఆవిర్భావం నుంచి యాక్టివ్ గా ఉన్నారు. 2014లో తొలిసారిగా రాజంపేట నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో సైతం అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టారు.అయితే ఐదేళ్ల వైసిపి పాలనలో రాయలసీమపై పూర్తి పట్టు సాధించారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఆ కుటుంబం చాలా దూకుడుగా ముందుకు సాగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. దీంతో పార్టీ మారడమే ఉత్తమమని మిథున్ రెడ్డి సైతం ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగింది. బిజెపిలోకి వెళితే కొంతవరకు కేసుల నుంచి తప్పించుకోవచ్చు అని.. తన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సైతం బిజెపిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు టాక్ నడిచింది. ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామ్యం అయినందున.. అది సాధ్యం కాలేదని సమాచారం. మిథున్ రెడ్డి ప్రయత్నాలు వర్కౌట్ కాకపోవడంతో పూర్తిగా వెనక్కి తగ్గిపోయినట్లు తెలుస్తోంది.

**మిథున్ రెడ్డి కామెంట్స్ వైరల్ :** అయితే తాజాగా మిథున్ రెడ్డి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. గతంలో తనకు బిజెపి నుంచి ఆహ్వానం వచ్చిందని.. పార్టీలోకి వస్తే కేంద్రమంత్రి పదవి ఆఫర్ చేశారని గుర్తు చేశారు. అయితే అది 2019 తర్వాత కాదు. 2014లో పిలిచారట. కేంద్ర మంత్రి పదవి ఆఫర్ చేశారట. అయితే 2014 ఎన్నికల్లో బిజెపి సొంతంగానే కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. పైగా అప్పుడు టిడిపి కీలక భాగస్వామి. మరి మిథున్ రెడ్డికి ఎలా పిలిచారో అర్థం కావడం లేదు. ఎందుకు పిలిచారో కూడా తెలియడం లేదు.

**కొత్త సంకేతాలు :** అయితే తాజాగా మిథున్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే.. బిజెపికి సంకేతాలు పంపుతున్నట్లు తెలుస్తోంది. జగన్ ఇండియా కూటమి వైపు అడుగులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో పాత కేసులు తిరగదోడుతున్నారు. దీంతో జగన్ సైతం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. వీలైనంతవరకు బిజెపికి కోపం రాకుండా చూసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే మిథున్ రెడ్డిని ప్రయోగించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటికే జగన్ ఇండియా కూటమి వైపు అడుగులు వేస్తున్నందున.. బిజెపి కూడా పెద్దగా పట్టించుకోలేదని తెలుస్తోంది.

**కిరణ్ కుమార్ రెడ్డి అడ్డుకుంటారు :** ఈసారి మిథున్ రెడ్డి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పై గెలిచారు. పొత్తులో భాగంగా రాజంపేట సీటును బిజెపికి కేటాయించారు. బిజెపి కిరణ్ కుమార్ రెడ్డి ని అభ్యర్థిగా దించింది. గతం కంటే మెజారిటీ తగ్గింది. అయినా సరే మిథున్ రెడ్డి గెలిచారు. కిరణ్ కుమార్ రెడ్డి సైతం బిజెపిలో యాక్టివ్ అవుతున్నారు. ఆయన పెద్దిరెడ్డి కుటుంబానికి చిరకాల ప్రత్యర్థి. ఎట్టి పరిస్థితుల్లో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బిజెపిలో చేరికను అడ్డుకుంటారు. ఇన్ని పరిణామాల నడుమ బిజెపి మిథున్ రెడ్డి ని ఆహ్వానిస్తుందంటే ఒట్టి మాటే. ఇదంతా మైండ్ గేమ్ గా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వైద్యురాలిపై అత్యాచారం, హత్యకు ముందు మద్యం.. విపరీతంగా పోర్న్ వీడియోలు..



న్యూఢిల్లీ : కోల్‌కతాలో 31 ఏళ్ల పీజీ ట్రైనీ వైద్యురాలిపై సంజయ్ రాయ్ అనే వ్యక్తి దారుణంగా అత్యాచారానికి పాల్పడి, హత్య చేశాడు. ఆర్‌జి కర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై ఈ అఘాయిత్యానికి నిందితుడు ఒడిగట్టాడు.ఆమె మృతదేహం శుక్రవారం ఆస్పత్రి సెమినార్ హాల్‌లో లభించింది. ఈ కేసు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్, సీఎం మమతా బెనర్జీపై బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. ఈ కేసు సంచలనంగా మారడంతో పోలీసులు త్వరితగతిన సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితుడిని ట్రేస్ చేశారు. ప్రస్తుతం అతడిని 14 రోజుల పోలీస్ కస్టడీకి అప్పగించారు.ఇదిలా ఉంటే విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితుడు సంజయ్ రాయ్‌కి నాలుగు వివాహాలు జరిగాయని తెలుస్తోంది. అయితే, ఇతని ప్రవర్తన కారణంగా ముగ్గురు భార్యలు వదిలివెళ్లారని, మరో భార్య క్యాన్సర్‌తో మరణించినట్లు తెలిసింది. ఇక అత్యాచార ఘటనకు ముందు నిందితుడు మద్యం తాగి ఉన్నాడని, తరుచుగా అశ్లీల వీడియోలు చూస్తాడని సంబంధిత వర్గాలు తెలిపాయి. నేరం జరిగిన రోజు రాత్రి 11 గంటల సమయంలో సంజయ్ మద్యం సేవించడానికి ఆస్పత్రి వెనక ఉన్న ప్రదేశానికి వెళ్లాడని, అక్కడే మద్యం తాగుతూ పోర్న్ చూసినట్లు తెలుస్తోంది.విచారణ సమయంలో సంజయ్ రాయ్ మొబైల్ ఫోన్ నుంచి అనేక హింసాత్మక అశ్లీల వీడియోలను కనుగొన్నారు. అతని మొబైల్ దాదాపుగా హింసాత్మక పోర్న్ వీడియోలతో నిండి ఉన్నట్లు తెలుస్తోంది. ఇతడి మానసిక ఆరోగ్యం బాగా లేకపోవడమో లేక వికృత శృంగార వాంఛలు ఉన్న వ్యక్తి అని తెలుపుతోంది. ఘటన జరిగిన రోజు సంజయ్ చాలా సార్లు ఆస్పత్రి ప్రాంగణంలోకి ప్రవేశించడాని పోలీసులు తెలిపారు. అత్యాచారం, హత్యకు గురైె వైద్యురాలి మృతదేహం శుక్రవారం ఉదయం సెమినార్ హాల్‌లో కనుగొనబడింది.ఘటన జరిగిన చెస్ట్ మెడిసిన్ విభాగానికి రెండు ఎంట్రీ పాయింట్ల ఉన్నట్లు తెలుస్తోంది. వెనక తులుపు తెరిచి ఉంది. తెల్లవారుజామున 4 గంటలకు ఈ వెనుక ద్వారం ద్వారా ఐదు నుండి ఆరు మంది వ్యక్తులు డిపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించినట్లు సిసిటివి ఫుటేజీలో బంధించబడిందని వర్గాలు తెలిపాయి. అయితే, ఈ వ్యక్తులు ఆసుపత్రిలో చేరిన బంధువులకు వద్దకు వెళ్లినట్లు తేలింది. అయితే, రాత్రి సమయంలో సంజయ్ రాయ్ ఒక్కడే అత్యాచారానికి పాల్పడేందుకు ఆ విభాగానికి వెళ్లినట్లు తెలుస్తోంది. నేరం చేసిన తర్వాత, రాయ్ సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడని తేలింది. ఘటనా స్థలం నుంచి రక్తపు మరకలను కడిగేసేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు గుర్తించారు. CCTV ఫుటేజీలో రాయ్ ఉదయం 4:45 గంటలకు సెమినార్ గది నుండి బయలుదేరినట్లు కూడా చూపబడింది. దీనికి తోడు ఘటన స్థలంలో లభించిన బ్లూటూత్ హెడ్‌ఫోన్ నిందితుడి మొబైల్‌తో ఆటోమేటిక్‌గా కనెక్ట్ కావడంతో పోలీసులు సంజయ్ రాయ్‌ని అరెస్ట్ చేశారు.

# రోడ్డు ప్రమాదం.. ఒంగోలుకు చెందిన ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి



చెన్నై(తిరుత్తణి): ఏడుగురు స్నేహితులు.. ఒకే కళాశాలలో చదువుకుంటున్నారు. రెండు రోజులు సెలవులు రావడంతో కారులో ఆలయానికి వెళ్లి తిరిగొస్తున్నారు. ఇంతలో లారీ రూపంలో దూసుకొచ్చిన ప్రమాదం.వారిలో ఐదుగురిని బలి తీసుకుంది. ఈ విషాద ఘటన తమిళనాడులో జరిగింది. మృతులు ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందినవారని సమాచారం. చెన్నై సమీపంలోని ఎస్‌ఆర్‌ఎం కళాశాలలో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులు శనివారం కారులో తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయానికి వెళ్లారు.స్వామివారి దర్శనానంతరం తిరిగి ఆదివారం రాత్రి చెన్నై బయల్దేరారు. తిరువళ్లూరు జిల్లా కనకమ్మసత్రం సమీపంలోకి రాగానే ఎదురుగా వేగంగా వచ్చిన లారీ వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జయింది. కారులో ఉన్న నితీష్ వర్మ(21), చేతన్(22), రామ్‌కుమార్(21), యుగేష్(23), నితీష్(22) ఘటనాస్థలంలోనే మృతిచెందారు.చైతన్య, విష్ణుకు గాయాలయ్యాయి. స్థానికులు వారిని తిరువళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారులో చిక్కుకుపోయిన మృతదేహాలను పోలీసులు అతికష్టం మీద బయటకు తీసి శవపరీక్షకు తరలించారు.

# Why Delhi is shaken and stirred

PRIME Minister Narendra Modi's stranglehold on politics and the BJP's Hindutva citadel have been both shaken and stirred by the recent election results, and the coming monsoon session of the 18th Lok Sabha will surely be a teaser of things to come.But in the great game that is being played out in the rest of the world, in which the US, Russia and China remain key poles, it will be interesting to see how these countries respond to India's assertion that it is a stabilising power in a chaotic region.With Chinese troops still sitting on the LAC, PM Modi probably believes it's better to avoid the avoidable pleasantries.First things first. Earlier this week, National Security Adviser (NSA) Ajit Doval - the powerful 79-year-old former intelligence chief, now in his third term as NSA - and his US counterpart, Jake Sullivan, met in New Delhi to underline the importance of the transfer of critical technologies from the US to India.The important thing about this meeting, however, is the one that happened before the delegation-level talks - when Doval and Sullivan met without aides, without note-takers or anyone else in the room, for at least 30-40 minutes. For sure, there would have been recording devices embedded in the lamp-base or behind expensive art work - we all know this from the James Bond movies we are addicted to - and both would have later related the key points of their conversation to their respective officers.But make no mistake. No conversation on critical technologies, known as iCET, or the call on PM Modi or the half-hour 'chai pe charcha' between Sullivan and External Affairs Minister S Jaishankar would have been as important as this one (note that Kurt Campbell, the US Deputy Secretary of State and America's top diplomat on China, was also in town).And that is because when all the bells and whistles recede into the background - including the fine dining at Delhi's beautifully appointed Hyderabad House, the venue for all diplomatic engagements at the highest level - it is the exercise of hard power that courteously asserts itself.Some of that conversation definitely revolved around India's alleged attempt to kill Gurpatwant Singh Pannun, a pro-Khalistan activist in New York. According to the US indictment, Indian national Nikhil Gupta - whom the Czechs gave up to the Americans even as Doval and Sullivan talked in Delhi - was allegedly hired by a co-conspirator called 'CC-1', whom The Washington Post recently revealed to be an official of India's external intelligence agency, Ramp;AW, by the name of Vikram Yadav.We know all this by now. We also know that the Indians, in an attempt to mollify the Americans - when the smelly garbage was hitting the fan - repatriated Yadav to his parent cadre, the CRPF. He is now believed to be back in Chhattisgarh, allegedly swatting both flies and would-be Maoists.The alleged hit job was supposed to have been undertaken exactly a year ago, on June 22 - of course, it was foiled by the Americans, which is how Pannun is still alive, probably chomping on bagels-and-cheese or even aloo ka paratha back home in New York. In the recent Lok Sabha elections, he was reduced to sending Punjabi voice notes urging people to support Sikh radicals like Amritpal Singh; sure, he won from Khadoor Sahib, but that had far more to do with Punjab's forever



angst against Delhi, rather than any persuaded emotions of separatism. The point is, dead or alive, Pannun is irrelevant.Sullivan and Doval would have gone all over this, in their own way. Doval is not the type to apologise - no self-respecting intelligence officer ever does, and why should he, pray - but all sides know that in this high-stakes game in which all nations measure one another up for brains, brawn and potential, India is a quarter of a step down today.But the Indians also have a long memory. There is the matter of Rabinder Singh, the Ramp;AW agent who was exfiltrated by the Americans in 2004. No one in Delhi has quite forgotten how he was smuggled out, via Nepal, even though both countries had, by then, sworn to be 'natural allies'. Those of you who are spy movie addicts should watch Vishal Bhardwaj's Khufiya today, if you haven't already - and know that the real story is dirtier, sadder and far less glamorous.The more important question today, as Modi has taken charge for the third time, is what kind of a relationship does India want from the US - and vice-versa. And then there is the small matter of New Delhi asserting its relationship with Russia, both because it continues to get cheap oil from there - which it not so quietly re-exports to the refineries of Europe, which are desperate for cheap Russian oil they have been prohibited from buying since the Russian war against Ukraine began two years ago - and its continued dependence on Russian weapons. It's also why, as Delhi has made clear, it is walking the middle path on Ukraine.Thus, it seems more than likely that Modi will travel in October to Kazan in the heart of Russia - a city that symbolises the 1552 victory of the Russian Orthodox Tsar, Ivan the Terrible, over the Mongols and the massive expansion of Islam, like no other - for the BRICS summit, the acronym for the Brazil-Russia-India-China-South Africa organisation, that has now been expanded to incorporate players like the UAE and Saudi Arabia. Remember that Ivan's victory took place only 26 years after Babur becomes the Emperor of Hindustan in 1526.Modi, sort of, owes it to Vladimir Putin - the PM hasn't visited Moscow since Putin came to Delhi in December 2021 - and especially since Modi isn't going to the China-led Shanghai Cooperation Organisation's summit in Astana, Kazakhstan, in July. Putin will be in Astana, of course - Kazakhstan is part of Russia's near-abroad - as will Xi Jinping. But with Chinese troops still sitting on the LAC with India, Modi probably believes it's better to avoid the avoidable pleasantries.Guess who will be watching closely when Modi goes to Kazan? From Washington DC to Delhi, via Moscow and Beijing, the great game is certainly alive and well.

## Cracks On Atal Setu, Alleges Mumbai Congress Chief. BJP Hits Back


Cameramen in tow, Maharashtra Congress chief Nana Patole pointed to the cracks on the road, alleging corruption in the construction of Atul Setu sea bridge, also known as Mumbai Trans-Harbour Link (MTHL), which connects south Mumbai to Navi Mumbai, within months of inauguration.Mr Patole, who inspected the bridge during the day, claimed that the construction quality of the bridge was poor and that a portion of the road has caved in by one foot. A wooden stick in hand, he lowered it in the gap between the cracks, spotlighting the seriousness of the matter."A portion of the Atal Setu bridge has developed cracks within three months of the inauguration and a half-a-kilometre-long stretch of the road near Navi Mumbai has caved in by a foot. The state has spent Rs 18,000 crore for the MTHL," said Mr Patole.However, the ruling BJP as well as the Mumbai Metropolitan Region Development Authority (MMRDA), which is the nodal agency for the project, said that the cracks were not on the bridge itself but on the approach road from Ulwe in Navi Mumbai."There have been rumours circulating about cracks on the MTHL bridge. We want to clarify that these cracks are not on the bridge itself but on the approach road connecting MTHL from Ulwe towards Mumbai," said the MMRDA."Stop maligning Atal Setu," the BJP posted on X.Maharashtra Deputy Chief Minister Devendra Fadnavis asserted that there is no danger to Atal Setu and termed the allegations as part of Congress' "long term plan to create a rift with the help of lies"."There is no crack on Atal Setu. Nor is there any danger to Atal Setu. This picture is of the approach road. But one thing is clear that the Congress party has made a long term plan to create a rift with the help of lies. Talks of constitutional amendments during elections, unlocking of EVMs through phone after elections and now such



lies. Only the people of the country will defeat this 'Darar' plan and the corrupt behaviour of Congress," Devendra Fadnavis posted on X.Built at a cost of Rs 17,840 crore, this six-lane bridge is 21.8 km long with a 16.5 km section over the sea"This is a service road. This is a connecting part of the main bridge. These are minor cracks and they are being filled up and will be repaired by today itself. There has been no traffic disruption because of this," said Kailash Ganatra, Project Head, Atal Setu, PKG4.

## After Allegations Of Mismanagement, Haj Body Asked To Explain Fees Collected From Pilgrims

Mumbai: After complaints from Indian pilgrims about crowding in hotel rooms and tents at the recently concluded Haj pilgrimage to the holy cities of Makkah and Medina, community groups in Mumbai have asked the Haj Committee of India (HCI) to explain the alleged mismanagement. Officials from the HCI were not available for a response to the allegations.The five-day pilgrimage ended on Tuesday. Pilgrims will start returning to India in the next few days, but messages and reports posted by pilgrims on social media said they faced hardships in accommodation, travel, and food.The HCI, constituted by the Ministry of Minority Affairs, cares for pilgrims who travel using their quota. Of the 1,75,000 Hajis who traveled from India this year,



more than two-thirds took the assistance of the HCI, paying around Rs 3,21,000 each for the tour. The remaining booked their travel through private tour operators who usually charged double the amount.Trustee of the Jama Masjid, Mumbai's most important mosque, Shuiab Khateeb, has sent an application under the Right To Information Act to the HCI asking how the money charged as fees from pilgrims was spent."Five to six people had to share a hotel room, using common kitchens and toilets. Nearly 20 people had to share a kitchen W. There was one toilet for every two rooms. Hajis had to buy their food. We calculated the cost of this accommodation and airfare. We are of the view that the fee paid by the pilgrims was exorbitant compared to the services that were provided. The expenses per pilgrim should not be over Rs two lakh," said Khateeb.There are also allegations that many employees of the HCI traveled free as part of a special category of pilgrims, called 'Khadim ul Hujjaj'. Pilgrims have complained about lack of cleanliness in the camps, inadequate food, and overcrowding in the tent city in Mina where pilgrims stay for rituals.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# WORLD YOUTH SKILL DAY WAS CELEBRATED SUCCESSFULLY




Royal Journalism ( Bapatla ) July 15 : World Youth Skills Day was organized at Bapatla Engineering College under the auspices of NSS Units and Institutions Innovation Council. On this occasion, College Principal Dr. Sheikh Nazir said that every year on July 15, World Youth Skills Day is celebrated worldwide and technical vocational education and training institutes, public and private sectors are celebrating this day as an opportunity to know the importance of equipping youth with skills for employment and entrepreneurship. This year%µ%s theme was the key role that youth play in building peace and resolving conflict. IIC Convener of the College Dr. CH. Lakshmi Srinivas said that the need of start-up companies and the required skills, the schemes offered by the state and central governments and the training were given to the students in detail. College Dean Student Affairs Professor D. Niranjan Babu said that developing the skills required for employment generation will help the youth to become more competitive in the job market, increase their chances of getting meaningful employment and help them achieve success. A skilled and educated youth population will contribute to economic innovation, productivity and development, he said. IIC Members Lenin Babu, Ganapathy Prasad and NSS Officers K Rajendra, Y Sruthi, faculty and students participated in this program and celebrated it.



# Brokerage Call: 2 Adani Group Stocks To Buy Next Week For Potential Upside of Up To 50%

The two Adani Group companies that have got buy calls from top Indian brokerages are Adani Green Energy and ACC Ltd. While ICICI Direct Research has set a target price of Rs 3225 for ACC in 12 months, Ventura Securities has set a target price of Rs 2,830 for Adani Green Energy in 24 months.

Adani Green Energy Share Price Target"Post Hindenburg controversy, Adani Green Energy Limited (AGEL) experienced a significant decline of approximately 77% in its stock price. However, the stock has since rebounded strongly, gaining 288% and reaching a CMP of INR 1,890 per share. Taking advantage of the steep decline, marquee investors like GQG and IHC have shown confidence in the company by increasing their stakes. Promoters are reinforcing their commitment by injecting INR 9,350 crore through the issuance of warrants, with INR 2,338 crore already infused at INR 1,481 per share," said Ventura Securities in a report on 4th April. "Moreover, TotalEnergies has strengthened its strategic partnership with AGEL by investing USD 300 million in an AGEL subsidiary, acquiring a 50% stake in the projects. Our discussions with management indicate the company's core growth plans remain largely intact, although there may have been some minor delays. AGEL's strength lies in its robust business model, characterized by long-term PPAs with a 25-year fixed term. These agreements ensure a predictable cash flow stream, mitigating



external factors," the brokerage further added."With 2,848 MW of renewable capacity being added in FY24, the total operational renewable generation capacity has increased to 10,934 MW (largest in India). Looking ahead, AGEL's ambitious plans to further scale up its capacity to 20 GW by FY26 and an even more substantial 45 GW (out of which Khavda will contribute 30GW) by 2030 demonstrate their confidence in capturing a significant share of the renewable energy market. This signifies a projected CAGR of 28% in AGEL's capacity expansion over FY23-FY30," Ventura Securities in a note."We expect revenues to grow at a CAGR of 26.5% INR 1,9950 cr, EBITDA is expected to grow at CAGR 38.9% to INR 1, 8358 cr with 92% margins (+2870 bps) by FY27, while net earnings are expected to grow from INR to INR 4,262 cr (CAGR of 44.8%) with 17.8% margins (+610bps). We initiate coverage on AGEL with a BUY for a price target of 2830(69.9x FY27 P/E) representing an upside of 49.7% from the CMP of INR 1890 over the next 24 months. While the current valuations may seem demanding, the high growth earnings trajectory should ensure that the valuations sustain. Key risks to our thesis:- Sharp slowdown in the global economy," the brokerage stated.

ACC Share Price Target

"As of Dec-2023, company's cement capacity stands at 38.6 mtpa after the recent expansion at Amethi (1 mtpa cement grinding) and acquisition of balance 55% (1.54 mtpa) in Asian Concretes. Further, with expansion of 4 mtpa (1.6 mtpa at Sindri, Jharkhand, 2.4 mtpa at Salai Banwa, UP), company's capacity to reach 42.6 mtpa by FY26E. We believe that, company's volumes to grow at ~10% CAGR over FY23-26E to 40.8 mtpa by FY26E, led by ramp-up of recent capacity additions, upcoming expansions and pick-up in demand along with synergy benefits from parent company's units. Moreover, commencement of 3.3 mtpa clinker at Amethi would further help in cement production growth," said ICICI Direct Research in a note on 4th April."We expect ACC to benefit substantially in terms of margins expansion, led by focus on operational efficiencies led by increasing waste heat recovery power share to 25% by FY25E from 9% at present, benign fuel prices and positive operating leverage (led by healthy volume growth). We also believe that, the potential synergy benefits from parent's other units (master supply agreement) & businesses (ports & logistics) would further help in improving its efficiencies in terms of raw material, power & fuel and freight cost. Moreover, we believe that company's cement realisation would also rise in the coming periods led by pick-up in demand, increasing industry consolidation and increasing share of premium products. Thus, going ahead, we estimate EBITDA/ton to improve to Rs 950/ton by FY26E (from Rs 498/ton in FY23 and Rs 840/ton in 9MFY24)," ICICI Direct said."We believe that ACC is strongly positioned led by strong parentage, focus on operational efficiencies, healthy volume growth & strong balance sheet with net-cash position. We expect revenue to grow at ~9% CAGR over FY23-26E to Rs 22,879 crore in FY26E. However, EBITDA & PAT are expected to grow at ~44% & ~73% CAGR over the same period to Rs 3880 crore & Rs 2446 crore respectively in FY26E, led by considerable margin expansion. Valuation at 11.2x EV/EBITDA on FY26E basis (EV/ton of $123/ton) looks attractive considering the multiple tailwinds. We recommend BUY on ACC with target price of Rs 3225 per share (based on 14x FY26E EV/EBITDA)," ICICI Direct Research stated.

Disclaimer

The recommendations made above are by market analysts and are not advised by either the author, nor Greynium Information Technologies. The author, nor the brokerage firm nor Greynium would be liable for any losses caused as a result of decisions based on this write-up. Goodreturns.in advises users to consult with certified experts before making any investment decision.

# India, Pakistan attempted to 'interfere' in Canada's polls, alleges Canadian spy agency

The Canadian spy agency has alleged that India and Pakistan had tried to "interfere" in Canada's federal elections in the 2019 and 2021 general elections, reported a media report on Friday.An unclassified summary by the Canadian Security Intelligence Service (CSIS) alleging the interference was tabled as part of the Federal Commission of Inquiry examining possible meddling by China, India, Russia and others in the 2019 and 2021 elections.The Indian government has strongly rejected as "baseless" allegations of its interference in Canadian elections and asserted that the core issue has been Ottawa's meddling in New Delhi's internal affairs."We have seen media reports about the Canadian commission enquiring into ...We strongly reject all such baseless allegations of Indian interference in Canadian elections," external affairs ministry spokesperson Randhir Jaiswal said in New Delhi in February.During a press briefing in February, Jaiswal said, "We have seen media reports about the Canadian commission enquiring into ...We strongly reject all such baseless allegations of Indian interference in Canadian elections.""It is not the government of India's policy to interfere in the democratic processes of other countries. In fact, quite on the reverse, it is Canada which has been interfering in our internal affairs," he added.

**What did the CSIS report say?**



A document by the Canadian Security Intelligence Service that the Federal Commission of Inquiry is examining the possible interference of foreign nations like India, Pakistan, China and Russia in the country's elections in 2019 and 2021.In 2021, the government of India had "intent to interfere and likely conducted clandestine activities," including using an Indian government proxy agent in Canada, the CSIS alleged in the documents.The Canadian spy agency further alleged that the Indian government in 2021 ran foreign interference activities that "were centred on a small number of electoral districts."The Indian government targeted those ridings because there was a perception by India that "a portion of Indo-Canadian voters were sympathetic to the Khalistani movement or pro-Pakistan political stances," the CSIS document said.The CSIS has amassed "a body of intelligence" that indicates a government of India "proxy agent may have

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# రావిపూడి హీరో వేషాలు.. ఏంటి సంగతి

టాలీవుడ్ లో రాజమౌళి తర్వాత మోస్ట్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు అనిల్ రావిపూడి. తన మొదటి సినిమా పటాస్ నుంచి గత ఏడాది బాలయ్యతో సక్సెస్ అందుకున్న భగవంత్ కేసరి వరకు అన్ని కమర్షియల్ యాక్షన్ అండ్ ఎంటర్టైనర్ జోనర్ లోనే వచ్చాయి. స్టోరీ లైన్స్ వేరైనా అనిల్ రావిపూడి కథలు చెప్పే విధానం మాత్రం ఇంచు మించు ఒకే విధంగా ఉ ంటుంది. ప్రేక్షకుల ఏం కోరుకుంటారో వాటిని తన సినిమాలో కరెక్ట్ గా పెడతాడు.అలా అన్ని అంశాలు కరెక్ట్ గా సెట్ కావడంతో అనిల్ రావిపూడి సినిమాలకి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ వస్తూ ఉంటుంది. ప్రస్తుతం విక్టరీ వెంకటేష్ తో 'సంక్రాంతికి వస్తున్నాము' అనే సినిమాని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ కథాంశం క్రైమ్ కామెడీ జోనర్ లో ఉంటుందనే టాక్ ఉంది. డైరెక్టర్ గా అనిల్ రావిపూడి ఎంత టాలెంటెడ్ అనేది అందరికి తెలిసిందే.అతనిలో మంచి యాక్టర్ కూడా ఉన్నాడని ఈవెంట్స్ లలో ప్రూవ్ అయిపోయింది. అలాగే అతని సినిమాలలో క్యారెక్టర్స్ తరహాలోనే అనిల్ రావిపూడిలో కూడా మంచి హ్యూమర్ టచ్ ఉంటుంది. హీరోయిక్ బాడీ లాంగ్వేజ్ కూడా మెయింటేన్ చేస్తూ ఉంటాడు. అందుకే అతన్ని హీరోగా చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. త్వరలో ఆ కల నెరవేరే అవకాశం ఉందంట. అనిల్ రావిపూడి హీరోగా ఓ మూవీకి ప్లానింగ్ జరుగుతుందంట.బడా నిర్మాత అనిల్ రావిపూడిని హీరోగా పరిచయం చేయడానికి రెడీ అవుతున్నారంట.

# నాని - శ్రీకాంత్.. గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు




నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కలయికలో ఒక భారీ సినిమా రాబోతుందనే వార్త సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ఈ సినిమా నాని కెరీర్‌లోనే భారీ బడ్జెట్ చిత్రం గా నిలవనుందని, ఏకంగా రూ.100 కోట్లతో ఈ సినిమాను నిర్మించేందుకు మేకర్స్ రెడీ అయ్యారని టాక్ వినిపిస్తోంది. దీంతో సినిమా పై రూమర్లు విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి.ఇప్పటికే ఈ సినిమాపై పలు ఆసక్తికర విషయాలు బయటకు వస్తుండగా, తాజాగా నాని పాత్ర పై ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ లీకైంది. నాని ఈ చిత్రంలో డ్యూయెల్ రోల్ లో కనిపించబోతున్నారని, ఆ రెండు పాత్రల్లో ఒక పాత్ర చాలా భిన్నంగా ఉంటుందని సమాచారం. పైగా, ఈ పాత్రలో నాని లుక్ కూడా చాలా కొత్తగా ఉ ండబోతోందని చెబుతున్నారు. నాని ఈ పాత్ర కోసం ఒక న్యూ మేకోవర్ ను ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ సినిమా కథ 80వ దశకంలో సాగే నేపథ్యంలో ఉండనుందని సమాచారం. శ్రీకాంత్ ఓదెల, నాని కోసం ప్రత్యేకంగా ఈ కథను రాసారని, ఇందులో నిజమైన నాయకుడికి ఐడెంటిటీ అవసరం లేదనే స్లోగన్ పై ఫోకస్ చేశారని సినీ వర్గాలు చెబుతున్నాయి. కథలో చాలా వేరియేషన్స్ ఉంటాయని కూడా తెలుస్తోంది, అలాగే ఈ చిత్రంలో నాని కొత్తగా కనిపించబోతున్న ఈ లుక్ పై ఫ్యాన్స్ భారీ అంచనాలతో ఉన్నారు.ఈ చిత్రం పై రోజుకో కొత్త రూమర్ వస్తున్నా, మేకర్స్ మాత్రం దీనిపై స్పందించడానికి ఆసక్తి చూపడం లేదు. దీనితో మరిన్ని వివరాలు తెలియాలంటే కాస్త ఆగాల్సిందే. నాని కొత్త మేకోవర్, డ్యూయెల్ రోల్ లో ఆయన నటన ఈ సినిమాకు ఎలాంటి ప్లస్ అవుతుందో చూడాలి.ఇక మరోవైపు నాని నటించిన సరిపోదా శనివారం సినిమా విడుదలకు సిద్ధమైన విషయం తెలిసిందే.ఈ సినిమా ఆగస్టు 29వ తేదీన గ్రాండ్ గా విడుదల కాబోతోంది యువదర్శకుడు వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చేసిన ఈ సినిమాను %ఐఎఎ% దానయ్య నిర్మించారు ఇప్పటికే సినిమాకు సంబంధించిన సాంగ్స్ టీజర్ పోస్టర్లు అన్నీ కూడా పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేస్తున్నాయి. చిత్ర యూనిట్ సభ్యులు కూడా వరుస ఇంటర్వ్యూలతో సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేస్తున్నారు. ఇంతకుముందు వివేక్ నాని కాంబినేషన్లో వచ్చిన 'అంటే సుందరానికి' సినిమా మంచి టాక్ సొంతం చేసుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద పూర్తిస్థాయిలో సక్సెస్ కాలేక పోయింది. ఇక ఈసారి మాత్రం ఈ కాంబినేషన్ సాలిడ్ సక్సెస్ అందుకోవాలి అని ఫిక్స్ అయింది. మరి బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులు ఈ సినిమాకు ఎలాంటి ఫలితాన్ని అందిస్తారో చూడాలి.

# 'అతడు' తో విజయ్ సేతుపతి రిలేషన్



కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ ఇంకా బాలీవుడ్ లో కూడా వరుసగా సినిమాలు చేస్తున్న విజయ్ సేతుపతి పాన్ ఇండియా స్టార్ గా గుర్తింపు దక్కించుకున్నాడు. ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేస్తున్న విజయ్ సేతుపతి ఇటీవల మహారాజా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా తమిళనాట బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టడంతో పాటు ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో కూడా రికార్డ్ లను క్రియేట్ చేస్తుంది. విదేశాల్లో కూడా మహారాజా సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తున్న నేపథ్యంలో సుదీర్ఘ కాలంగా ఈ సినిమా టాప్ లో కొనసాగుతుందని నెట్ ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది.ఇండస్ట్రీలో అడుగు పెట్టిన తక్కువ సమయంలోనే 50 సినిమాలు పూర్తి చేసుకున్న విజయ్ సేతుపతి రాబోయే నాలుగు అయిదు సంవత్సరాల్లోనే వంద మార్క్ ను క్రాస్ చేసినా ఆశ్చర్యం లేదు అంటూ తమిళ సినీ వర్గాల వారు మరియు మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ సేతుపతి ఒక వైపు హీరోగా నటిస్తూ మరో వైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా, విలన్ గా సినిమాలు చేస్తున్నాడు. తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విజయ్ సేతుపతి తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న సవాళ్లను మరియు ఇబ్బందులను గురించి చెప్పుకొచ్చాడు.ఇంటర్వ్యూలో విజయ్ సేతుపతి మాట్లాడుతూ.... తాను కెరీర్ లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన 'అతడు' సినిమాను ఎక్కువగా చూసేవాడిని. ఆ సినిమాలో మహేష్ బాబు ఎంట్రీ సీన్ నుంచి ముగింపు వరకు చాలా ప్రత్యేకంగా ఉంటుంది. హీరో మరియు హీరోయిన్ పాత్రతో పాటు, సినిమాలోని ప్రతి ఒక్క పాత్ర ను కూడా దర్శకుడు చాలా బాగా రూపొందించారు. సినిమాలోని పాత్రల భావోద్వేగాలను అద్భుతంగా త్రివిక్రమ్ చూపించారు. హీరో, హీరోయిన్ మధ్య సన్నివేశాలను కూడా ఆయన బాగా చూపించారు.కమర్షియల్ గా అతడు సినిమా అంతగా ఆడకున్నా కూడా ఎంతో మందికి ఇప్పటికి కూడా ఫేవరెట్ మూవీగా నిలిచింది. మహేష్ బాబు కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు వచ్చినా కూడా 'అతడు' చాలా ప్రత్యేకమైన సినిమా అంటూ ఆయన ఫ్యాన్స్ అంటూ ఉంటారు. అందుకే విజయ్ సేతుపతి కూడా తనకు అతడు సినిమా చాలా ప్రత్యేకం అని, కెరీర్ లో ఒడిదొడుకులు ఎదుర్కొన్న సమయంలో అతడు సినిమాను చూశాను అంటూ చెప్పుకొచ్చాడు. అతడు సినిమాలోని బ్రహ్మానందం కామెడీ గురించి ఎంత చెప్పినా తక్కువే. త్రిష అందంతో పాటు నటనతో మెప్పించింది.ప్రస్తుతం మహేష్ బాబు సినిమాల విషయానికి వస్తే రాజమౌళి దర్శకత్వంలో సినిమా కోసం రెడీ అవుతున్నాడు. గతంలో ఎప్పుడు లేని విధంగా మహేష్ బాబు గుబురు గడ్డం పెంచాడు. అంతే కాకుండా హెయిర్ స్టైల్ ను కూడా మార్చాడు. ఈ ఏడాదిలోనే రాజమౌళి, మహేష్ బాబు కాంబో మూవీ పట్టాలెక్కుతోంది. అతి త్వరలోనే సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన నిర్మాత నుంచి వచ్చే అవకాశాలు ఉన్నాయి. 2026 వరకు సినిమా విడుదల చేయాలని రాజమౌళి భావిస్తున్నాడట.

# మార్కెట్‌కు ధీటుగా విశ్వక్ రేటు



యంగ్ హీరో విశ్వక్ సేన్ కి ప్రస్తుతం మంచి పాపులారిటీ ఉంది. తెలుగులో ఉన్న యువ హీరోలలో అందరికంటే స్పీడ్ గా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తున్న నటుడిగా విశ్వక్ సేన్ ఉన్నాడు. దాస్ కా ధమ్కీ, గామి సినిమాలతో కమర్షియల్ సక్సెస్ లు అందుకున్న విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరితో కూడా పర్వాలేదనే టాక్ సొంతం చేసుకున్నాడు. ఈ మూవీ మరీ తీసిపడేసేంత బ్యాడ్ మూవీ అయితే కాదు. ఇక కమర్షియల్ గా పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కి వచ్చేసింది.విశ్వక్ తో సినిమా అంటే లాస్ అనేది ఉండదని ఇండస్ట్రీలో ఒక టాక్ అయితే నడుస్తోంది. ప్రస్తుతం ఈ హీరో చేస్తున్న మెకానిక్ రాకీ సినిమాతో అక్టోబర్ లో ప్రేక్షకుల ముందుకి రానుంది. రవితేజ ముళ్ళపూడి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. దీంతో పాటుగా లైలా అనే మూవీ చేస్తున్నాడు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఫేమ్ కృష్ణ చైతన్య దర్శకత్వంలో మరో సినిమాని చేయబోతున్నారు.అంతకంటే ముందుగానే మరికొన్ని సినిమాలని విశ్వక్ సేన్ కంప్లీట్ చేయడానికి రెడీ అయ్యాడు. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో కొత్త సినిమాకి విశ్వక్ సేన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. విశ్వక్ సేన్ సినిమాలకి మినిమమ్ మార్కెట్ అయితే ఉంది. డిఫరెంట్ కథలతో ప్రేక్షకుల ముందుకి వస్తూ ఉండటంతో డిస్ట్రిబ్యూటర్స్ అతని సినిమాలని కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.అలాగే డిజిటల్ బిజినెస్ ద్వారా కూడా నిర్మాతలకి మంచి రికవరీ వస్తోంది. ఈ నేపథ్యంలో విశ్వక్ సేన్ తన రెమ్యునరేషన్ కూడా పెంచినట్లు టాక్ వస్తోంది. ఒక్కో సినిమాకి 7 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకోవడానికి సిద్ధమయ్యాడంట. లైలా మూవీకి పాత రెమ్యునరేషన్ తీసుకుంటున్నారంట. తరువాత అనుదీప్ దర్శకత్వంలో చేయబోయే సినిమాకి 7 కోట్లు డిమాండ్ చేశారని తెలుస్తోంది.పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ కూడా విశ్వక్ సేన్ అడిగిన రెమ్యునరేషన్ ఇవ్వడానికి సిద్ధం అయ్యారంట. ఇదే నిజం అయితే యంగ్ హీరోలలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకోబోయే యాక్టర్ గా విశ్వక్ సేన్ మారబోతున్నాడు. ఇదిలా ఉంటే విశ్వక్ సేన్ మెకానిక్ రాకీ సినిమా ఫుల్ కమర్షియల్ అండ్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథాంశంతో రాబోతోంది. మెకానిక్ రాకీ, లైలా, అనుదీప్ సినిమాల తర్వాత మరో మూవీని భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా విశ్వక్ సేన్ చేయనున్నాడు.

# అఖండ 2 కోసం ఆమెను దించుతున్నారా.. ప్లాన్ అదుర్స్..!



నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం 109వ సినిమా కె ఎస్ బాబీ డైరెక్షన్ లో చేస్తున్నాడు. ఈ సినిమా పూర్తి చేయగానే నెక్స్ట్ వెంటనే అఖండ 2 ని సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నాడు. బోయపాటి శ్రీను ఇప్పటికే సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ లాక్ చేయగా అఖండ 2 కోసం అన్ని ఏర్పాట్లు పూర్తైనట్టు తెలుస్తుంది. ఈ ఇయర్ ఎండింగ్ లో సెట్స్ మీదకు వెళ్తున్న అఖండ 2 కాస్టింగ్ గురించి ఫ్యాన్స్ అంతా హుషారెత్తించే అప్డేట్స్ బయటకు వస్తున్నాయి. అఖండ 2 ని ముందు నుంచి పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగినట్టుగానే కాస్టింగ్ ఉ ండబోతుందని తెలుస్తుంది.అఖండ 2 సినిమా లో విలన్ గా బాలీవుడ్ యాక్షన్ స్టార్ సంజయ్ దత్ ని తీసుకుంటారని టాక్. ఇప్పటికే పూరీ డబుల్ ఇస్మార్ట్ లో సంజయ్ దత్ విలన్ గా చేశాడు. ఇప్పుడు బాలకృష్ణ సినిమాలో కూడా అందుకు రెడీ అంటున్నాడు. అంతేకాదు అఖండ 2 లో హీరోయిన్ గా కూడా కత్రినా కైఫ్ ని తీసుకొచ్చేలా చూస్తున్నారట. బాలకృష్ణతో కత్రినా కైఫ్ 20 ఏళ్ల క్రితం అల్లరి పిడుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మళ్లీ అఖండ 2 కోసం కత్రినాను దించాలని చూస్తున్నారు. అదే జరిగితే సౌత్ తో పాటు హిందీలో కూడా అఖండ 2 పై క్రేజ్ పెరిగే ఛాన్స్ ఉంటుంది.ఐతే ఆఫ్టర్ మ్యారేజ్ కత్రినా గ్లామర్ షోకి దూరంగా ఉంటూ వస్తుంది. అమ్మడు కూడా ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేస్తూ వస్తుంది. ఐతే అఖండ 2 లో కత్రినాని అటు గ్లామర్ పరంగా కూడా వాడుకునేలా ప్లాన్ చేస్తున్నారట. మల్లీశ్వరి, అల్లరి పిడుగు ఇలా రెండు సినిమాలతోనే తెలుగు ఆడియన్స్ కు తన టాలెంట్ చూపించిన కత్రినా మళ్లీ ఇన్నాళ్లకు తెలుగు ఆడియన్స్ ముందుకు రాబోతుందని తెలుస్తుంది.అఖండ 2 పై ఫ్యాన్స్ లో ఉన్న అంచనాలకు తగినట్టుగానే ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చేయబోతున్నారని తెలుస్తుంది. బాలీవుడ్ నటీనటులు కూడా ఇందులో భాగం అవుతున్నారు కాబట్టి పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమా క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంటుంది. అఖండ 2 మ్యూజిక్ విషయంలో కూడా నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ లో ఉన్నారని తెలుస్తుంది. అఖండ 2 ఓపెనింగ్ రోజే రిలీజ్ డేట్ ప్రకటించి సినిమాను కూడా జెట్ స్పీడ్ లో చేయాలని చిత్ర యూనిట్ ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది.

# 4 సెకన్ల ఆలస్యానికే వచ్చిన కాంస్యం పోయే.. వినేశ్ అభ్యర్థనపై ప్రభావం చూపించేనా..?



ఒలింపిక్స్ రెజ్లింగ్‌లో తనపై విధించిన అనర్హతను సవాల్ చేస్తూ భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అభ్యర్థన చేసిన వేళ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ ఇచ్చిన మరో తీర్పు ప్రాధాన్యం సంతరించుకుంది.4 సెకన్లు ఆలస్యంగా అప్పీల్ చేశారన్న కారణంగా కాంస్యం తిరిగిచ్చేయాలని అమెరికా జిమ్నాస్ట్‌ను కాస్ ఆదేశించింది. ఇంతకీ ఏం జరిగిం దంటే..?ఒలింపిక్స్‌లో ఆగస్టు 5వ తేదీన జరిగిన జిమ్నాస్టిక్ పోటీల్లో అమెరికాకు చెందిన జిమ్నాస్ట్ జోర్డాన్ చిలెస్ 13.666 స్కోరు సాధించినట్లు నమోదవడంతో ఐదో స్థానంలో నిలిచింది. 13.700 స్కోరుతో రొమేనియాకు చెందిన అనా బార్బొసు మూడో స్థానంలో ఉంది. అయితే, తమ స్కోరును తప్పుగా నమోదు చేశారంటూ జోర్డాన్ కోచ్‌లు రివ్యూకు అప్పీల్ చేశారు. దీన్ని పరిశీలించిన అంతర్జాతీయ జిమ్నాస్టిక్ ఫెడరేషన్ స్కోరును రివైజ్ చేసింది.ఆమెకు 0.1 స్కోరు కలపడంతో బార్బొసును దాటి ఈ అమెరికా జిమ్నాస్ట్ మూడో స్థానానికి చేరుకుంది. దీంతో ఆమెకు కాంస్య పతకం అందజేశారు. అయితే, జోర్డాన్ కోచ్‌లు రివ్యూ అడగడానికి ఉన్న నిమిషం గడువుకంటే నాలుగు సెకన్లు ఆలస్యంగా అప్పీల్ చేశారంటూ రొమేనియా బృందం కాస్‌ను ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం బార్బొసుకు అనుకూలంగా తీర్పు వెలువరిం చింది. జోర్డాన్ తన కాంస్యాన్ని తిరిగిచ్చేయాలని ఆదేశించింది. దీనిపై అంతర్జాతీయ జిమ్నాస్టిక్ ఫెడరేషన్ స్పందిస్తూ.. ఆర్బిట్రేషన్ తీర్పును గౌరవి స్తున్నట్లు చెబుతూ స్కోరును మళ్లీ రివైజ్ చేసింది. ఫలితంగా రొమేనియా జిమ్నాస్ట్‌కు కాంస్యం అందజేస్తామని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం ప్రకటించింది.

**వినేశ్ అభ్యర్థన వేళ..**

అనర్హతను సవాల్ చేస్తూ వినేశ్ అభ్యర్థనపై కాస్ విచారణ చేపడుతున్న వేళ తాజా తీర్పు ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై ఫొగాట్ తరఫున న్యాయవాది సౌరభ్ మిశ్రా స్పందించారు. "ఈ తీర్పు వినేశ్ కేసుపై ఎలాంటి ప్రభావం చూపించదు. లీగల్ కేసులు ఒకదానికొకటి భిన్నంగా ఉంటాయి. వాస్తవాలు, జరిగిన పరిస్థితులు వేరు. జిమ్నాస్ట్ విషయంలో అంతర్జాతీయ జిమ్నాస్టిక్ ఫెడరేషన్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించలేదు. వినేశ్ పరిస్థితి అలా కాదు. ఇక్కడ రెండోరోజు బరువు పెరగడమే ప్రధాన అంశం. దీనిపైనే మా లాయర్లు వాదించారు. తీర్పు అనుకూలంగా వస్తుందని ఆశిస్తున్నాం" అని మిశ్రా ఓ మీడియాతో అన్నారు. వినేశ్ ఫొగాట్ అభ్యర్థనపై కాస్‌లో వాదనలు పూర్తయ్యాయి. ఆగస్టు 13న ఆర్బిట్రేషన్ తీర్పు వెలువరించనుంది.

# ఇంకా 40 రోజుల సమయం.. దులీప్ ట్రోఫీ బరిలో స్టార్లు.. ఆ ఒక్కడికే మినహాయింపు!



సిరీస్‌ల మధ్య ఎక్కువ వ్యవధి ఉంటే ఫిట్‌నెస్, ఫామ్ కోసం క్రికెటర్లు దేశవాళీలో ఆడుతుంటారు. అందులో పాల్గొనకుండా కొందరు స్టార్లకు మాత్రమే కాస్త వెసులుబాటు దక్కేది.కానీ, ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ వచ్చాక ప్రతిఒక్కరూ డొమిస్టిక్ క్రికెట్ ఆడాలనే నిబంధన పెట్టినట్లున్నాడు. శ్రీలంక పర్యటన నుంచి టీమ్‌ఇండియాకు మరో 40 రోజుల వరకు ఎలాంటి సిరీస్‌లు లేవు. బంగ్లాదేశ్‌తో సెప్టెంబర్ 19 నుంచి టెస్టు సిరీస్ మొదలుకానుంది. ఆలోగా దేశవాళీ క్రికెట్ ఆడాలని భారత క్రికెటర్లకు బీసీసీఐ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా ఆడతారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీలో ఆడటం వల్ల బంగ్లాతో టెస్టు సిరీస్‌కు సన్నద్ధమయ్యేందుకు అవకాశం ఉంటుందనేది బీసీసీఐ భావన.రోహిత్, విరాట్ మాత్రమే కాకుండా.. రవీంద్ర జడేజా, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, సంజూశాంసన్ సహా ఇతర క్రికెటర్లు దేశవాళీలో ఆడనున్నారు. అయితే, ఈ జాబితా నుంచి కేవలం ఒక్క క్రికెటర్‌కు మాత్రమే మినహాయింపు ఇచ్చినట్లు సమాచారం. అతడే స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా. పని ఒత్తిడి మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నవంబర్ నుంచి ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఉన్న నేపథ్యంలో బుమ్రా విషయంలో బీసీసీఐ రిస్క్ తీసుకో దల్చుకోలేదని సమాచారం. బంగ్లాను ఎదుర్కోవడంపై పెద్దకష్టం కాదని.. ఆసీస్‌తోనే టెస్టు సిరీస్ కీలమనే భావనలో మేనేజ్‌మెంట్ ఉంది. ఇక గాయం నుంచి కోలుకున్న పేసర్ మహమ్మద్ షమీ ఇప్పటికే దేశవా ళీలో ఆడతానని వెల్లడించాడు. సెంట్రల్ కాంట్రాక్ట్‌కు దూరమైన ఇషాన్ కిషన్ కూడా సిద్ధంగా ఉన్నాడు. సీనియర్ క్రికెటర్లు అజింక్య రహానె, ఛతే శ్వర్ పుజారా దేశవాళీలో ఆడినా.. జాతీయజట్టులో అవకాశం ఇవ్వడం కష్టమే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com